RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బుర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :216 గురువారం , నవంబర్ 27, 2025, పేజీలు -20 వెల :5/-





## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

### హాజరైన మంత్రులు, ప్రముఖులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు -మిగతా2లో

## హైదరాబాద్‌లో సఫ్రాన్ కొత్త సెంటర్..

### తెలంగాణ వృద్ధికి మైలురాయన్న సీఎం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన్ నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సదుపాయంతో 1,000 మందికి పైగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు,ఇంజనీర్లకు ఉపాధి లభిస్తుందని చెప్పారు.9ఇది స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. -మిగతా2లో



## లోటుపాట్లు లేకుండా ఎన్నికలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే -మిగతా2లో

# మూడో డిస్కంకు ఓకే




-జీహెచ్ఎంసీలో 27 మున్సిపాల్టీలు విలీనం
-కొత్త పరిశ్రమలకు క్యాప్టివ్ పవర్ పరిమితులు ఎత్తివేత
-పునరుత్పాదక ఇంధనానికి పెద్దపీట
ఆర్టీపీఎస్ నిర్మాణం ఎన్టీపీసీకే
-ఐటీఐలు ఏటీసీలుగా మార్పు
-పలు అంశాలకు ఆమోదం
తెలిపిన మంత్రివర్గం: వివరాలు వెల్లడించిన మంత్రి శ్రీధర్‌బాబు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు) సహా ఇతర స్కీంల ద్వారా సబ్సిడీలు పొందే కనెక్షన్ల నిర్వహణను ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ డిస్కంలే నిర్వహిస్తాయి. నూతనంగా ఏర్పడే సెంట్రల్ డిస్కం పరిధిలోకి వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లరు సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లు వస్తాయని మంత్రివర్గం పేర్కొంది. మంగళవారంనాడిక్కడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. దీనిలో పలు కీలక అంశాలను ఆమోదించారు. ఆ వివరాలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మీడియాకు వివరించారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోకి కోర్ అర్బన్ ఏరియాలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం 2లో

## భయాన్ని బలహీనపరుస్తున్నారు




●పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?
●రాయితీలు ఇవ్వడం సరికాదు
●ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది
●ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ -మిగతా2లో

## పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు



ఎన్టీపీసీ చౌక విద్యుత్ ఎందుకు తిరస్కరించారు
పతి నిర్ణయంలో కమీషన్..ఇదే రేవంత్ పాలన"
రేవంత్ ప్రభుత్వంపై మరోసారి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హరీష్ రావు మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే ల్యాండ్ స్కాం బయట పెట్టిన తమ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న పవర్ స్కాంను వెలుగులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అక్షరాల రూ.50 వేల కోట్ల భారీ మోసం జరుగుతోందని, దీనిలో 40 2లో

## అవినీతి అనకొండ సిఎం రేవంత్

ముున్సిపాలిటీల విలీనం దారుణం
మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్



ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. -మిగతా2లో

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన -మిగతా12లో




## ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం

### డ్రైవర్ సజీవదహనం!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం జరిగింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. కారు శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తుంగా ప్రమాదం జరిగింది. శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుపై కారు దగ్ధమైన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకొచ్చాయి. -మిగతా12లో

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

-విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు
-30 వరకు నామినల్ రోల్స్ లో తప్పులు సరిచేసుకునే అవకాశం
-తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు
- విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు..!

**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. 12లో

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

### హైదరాబాద్-చెన్నై బుల్లెట్ ట్రైన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చెన్నై- హైదరాబాద్ వాసుల బుల్లెట్ రైలు కల త్వరలో సాకారం కానుంది. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గం ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ నివేదికను దక్షిణ మధ్య రైల్వే తమిళనాడు ప్రభుత్వానికి సమర్పించింది.ఇది ఇంటర్ సిటీ ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. 2లో

## అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది.వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

**-మొదటిపేజీ తరువాయి:** ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్విట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

## లోటుపాట్లు లేకుండా ఎన్నికలు

**-మొదటిపేజీ తరువాయి:** గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు, భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

**-మొదటిపేజీ తరువాయి:** దీనిలో 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో విధాన నిర్ణయాల కోసం నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాలు, ఇప్పుడు పంపకాల కోసం మాత్రమే జరిగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశాలు వరుసగా భూ స్కాం, పవర్ స్కాం కోసం జరిగాయని ఆయన విమర్శించారు. తమ పార్టీ ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల ల్యాండ్ స్కాం ను బయట పెట్టినా, ప్రభుత్వం దానిపై ఒక్క సమాధానం కూడా చెప్పలేదని హరీష్ రావు మండిపడ్డారు. రామగుండం, పాల్వంచ, మక్తల్ పవర్ ప్లాంట్లలో రూ.50 వేల కోట్ల భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "రేవంత్ ప్రభుత్వం చేసే ప్రతి పనిలో ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమిషన్" అని వ్యాఖ్యానిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలలో ప్రజల ప్రయోజనం కంటే స్వప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అరాచకం రాజ్యమేలుతుందని కేసీఆర్ గతంలో చెప్పిన విషయం ఇప్పుడు నిజమవుతోందని హరీష్ వ్యాఖ్యానించారు. వాటాల విషయంలో తలెత్తిన అంతర్గత తగాదాల వల్ల మంత్రులే రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే వెంటనే డర్టీ పాలిటిక్స్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు.ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్ అందించేందుకు సిద్ధంగా లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రతిపాదనను ఎందుకు తిరస్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామరచర్లలో పవర్ ప్లాంట్ నిర్మాణంపై గతంలో తీవ్రంగా విమర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. "కమీషన్ కోసమే కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారా?" అని హరీష్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. పథకాల అమలుకు డబ్బుల్లేవని ప్రభుత్వం చెప్పుకుంటూనే, వేల కోట్లతో 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్లను డబుల్ కాస్ట్‌తో నిర్మించడం అంటే కమీషన్ల కోసం చేస్తున్న ప్రాజెక్టులేనని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రతి రోజు తన మాటలను మార్చుకుంటారని, 'రామ్-రెమో' లెక్క రోజుకో కొత్త కథ చెబుతున్నారని హరీష్ వ్యాఖ్యానించారు.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కు త్వరలో కార్యరూపం

**-మొదటిపేజీ తరువాయి:** ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నైకి రైలు ప్రయాణానికి దాదాపు 12 గంటలు పడుతోంది. కొత్త హైస్పీడ్ మార్గం అందుబాటులోకి వస్తే ఈ సమయం గణనీయంగా తగ్గి కేవలం 2.20 గంటలకు చేరుకుంటుంది.తమిళనాడు ప్రభుత్వం కోరిక మేరకు గతంలో గూడూరు మీదుగా ఉన్న ప్రణాళికను మార్చి తిరుపతిలో స్టేషన్‌ను చేర్చారు. తమిళనాడు రాష్ట్ర పరిధిలో మొత్తం రెండు స్టేషన్లు ప్రతిపాదించారు. తమిళనాడులో చెన్నై సెంట్రల్, చెన్నై రింగు రోడ్డు స్టేషన్ ఉంటాయి. అయితే వాణిజ్య, రవాణా సౌలభ్యం కోసం, రైల్వే శాఖ ప్రతి స్టేషన్ చుట్టూ దాదాపు 50 ఎకరాల స్థలాన్ని కోరింది.సమగ్ర ప్రాజెక్టు నివేదికపై ప్రభుత్వ ఆమోదం లభించిన నెలలోపు తుది నిర్ణయం తీసుకుంటామని చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ తెలిపింది. ఈ హైస్పీడ్ నెట్‌వర్క్ నిర్మాణంలో తమిళనాడు పరిధిలో 12 కి.మీ.ల సొరంగ మార్గం ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు మొత్తం 223.44 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇందులో అటవీ భూమి లేదని రైల్వే అధికారులు ధృవీకరించారు. ఈ మార్గం దాదాపు 65 రోడ్లు, 21 హైటెన్షన్ విద్యుత్తు లైన్లను దాటాల్సి ఉంటుంది. ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ లిమిటెడ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా ఈ అలైన్‌మెంట్ రూపొందించారు.దక్షిణాదిన ప్రణాళికలో ఉన్న రెండు హైస్పీడ్ మార్గాలలో ఇది ఒకటి కాగా, రెండోది హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌గా ఉంది. భూసేకరణపై జాప్యాన్ని నివారించేందుకు త్వరగా స్థలాల ఖరారు చేయాలని రైల్వేశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

**-మొదటిపేజీ తరువాయి:** అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా .. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో సఫ్రాన్ కొత్త సెంటర్..

**-మొదటిపేజీ తరువాయి:** ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# మూడో డిస్కంకు ఓకే

**-మొదటిపేజీ తరువాయి:** ఈ నిర్ణయం వల్ల పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచా రం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాం పేట్, ఫిర్జాదీగూడ, జవహర్‌నగర్ మున్సిపాల్టీలను జీహెచ్ఎంసీ లో విలీనం అవుతాయి. దీనికి అవసరమైన జీహెచ్ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్‌లకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**పునరుత్పాదక ఇంధనానికి పెద్దపీట**

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్ సరఫరా, ఉత్పత్తి అంచనాలపై ఇంధనశాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రివర్గానికి వివరించారు. దీనిపై చర్చించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుదుత్పత్తి, విని యోగాన్ని పెంచాలని నిర్ణయించారు. దానిలో భాగంగా మరో మూడువేల మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు, రెండు వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోళ్లకు ఐదేండ్ల కాల పరి మితితో టెండర్లు పిలవాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమో దం తెలిపింది. రాష్ట్రంలో పలుచోట్ల పంప్డ్‌స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయనీ, దాదాపు 10వేల మెగావాట్ల వరకు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతులు ఇచ్చేందుకు మంత్రి వర్గం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే డిస్కంల వద్ద ఇప్పటికే ఉన్న ఒప్పందాలను కూడా పరిశీలించాలని సూచించారు. పంప్డ్ స్టోరేజ్ విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కంలకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

**కొత్త పరిశ్రమలకు క్యాప్టివ్ అనుమతులు**

రాష్ట్రానికి కొత్తగా వచ్చే పరిశ్రమలకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా, వాటికి అవసరమైన విద్యుత్‌ను క్యాప్టివ్ పద్ధతిలో వారే ఉత్పత్తి చేసుకొనే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇలాంటి దరఖా స్తులకు వెంటనే ఆమోదం ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే విద్యుదుత్పత్తి గరిష్ట సామర్థ్యానికి కూడా ఎలాంటి పరిమితులు లేవని మంత్రివర్గం స్పష్టం చేసింది. అయితే ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలకు మాత్రం ఇప్పుడున్న విధానంలోనే విద్యుత్ సరఫరా జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

**ఆర్టీపీఎస్ నిర్మాణం ఎన్టీపీఎస్‌కే** రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ (ఆర్టీసీఎస్)లో కొత్తగా నిర్మించే 800 మెగావాట్ల ప్లాంట్‌ను ఎన్టీపీసీ అధ్వర్యంలో చేపట్టా లని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పాల్వంచ, మక్తల్ లోనూ పిట్‌హెడ్‌లుగా ఎన్టీపీసీ, టీజీజెన్‌కో నుంచి ప్రతిపాదనలు స్వీకరించి యూనిట్ విద్యుత్ రేటు ఆధారంగా తుది పరిశీలన చేయాలని నిర్ణయించారు.

**హైదరాబాద్‌లో భూగర్భ కేబుల్ వ్యవస్థ**

హైదరాబాద్‌లో రూ.14 వేల 725 కోట్ల అంచనా వ్యయం తో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై ఇప్పటికే బెంగుళూరులో ఇంధన శాఖ అధికారులు అధ్యయనంచేసి వచ్చారనీ, దాని ప్రకారమే జీహెచ్ఎంసీ పరిధిలో ఈ పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీని అమలు కోసం హైదరాబాద్ సిటీని మూడు విద్యుత్ సర్కిళ్లుగా విభజించుకొని పనుల్ని చేపడతారు. ఈ ప్రాజెక్ట్‌లోనే టీ ఆప్టిక్‌ఫైబర్ సహా అన్ని రకాల కేబుల్ నెట్వర్క్ వైర్లన్నింటినీ అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా చేసేందుకు ఆయా కంపెనీలతో సంప్రదింపులు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. దానికి అవసరమైన వర్కింగ్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది.

**ఐటీఐలు ఏటీసీలుగా మార్పు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దానితో పాటు ఇప్పుడున్న 65 ఐటీఐలను ఏటీసీలుగా మార్చాలనీ, కొత్త గా 6ఏటీసీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో అమల్లోకి తెచ్చిన పారిశ్రామిక వాడల జోన్‌ల మార్పుపై బీఆర్ఎస్‌పార్టీ చేస్తున్న ఆరోపణలు, విమర్శల్ని మంత్రులు తిప్పికొట్టారు. ఈ విధాన నిర్ణయంలో ఎలాంటి అవినీతికి తావులేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని విమర్శించారు.

**'యంగ్ ఇండియా'కు అనుమతులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ బీసీ యంగ్ ఇండియా ఇంటి గ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 20.28 ఎకరాల ప్రభు త్వ స్థలాన్ని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ములుగు జిల్లా ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో స్పోర్ట్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు 40ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# భయాన్ని బలహీనపరుస్తున్నారు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ-చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది.ఇంటిగ్రేటెడ్ ఈ-చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# అవినీతి అనకొండ సిఎం రేవంత్

**-మొదటిపేజీ తరువాయి:** అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు.'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి,అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపించారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

# కవ్వాల్ గ్రామ పంచాయతీ ఎన్నికలు: పార్టీ నాయకులకు కీలక సందేశం

**-మన ఊరి భవితకు ఈ ఓటు చాలా కీలకం!**

**-తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తుడుం జితేందర్ నవంబర్ 26:**

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా, గ్రామ ప్రజల కోణంతో పాటు, రాజకీయ పార్టీల నాయకులు దృష్టి సారించాల్సిన కీలక అంశాలపై చర్చ మొదలైంది. ఈ ఎన్నికలు కేవలం ఓ సాధారణ ప్రక్రియ కాదు, మన ఊరి అభివృద్ధికి పునాది వేసే కీలక ఘట్టం. ఈ నేపథ్యంలో, కవ్వాల్ గ్రామ ప్రజలు మరియు స్థానిక నేతలు పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యేలకు, ఇతర ముఖ్య నాయకులకు ఒక కీలక విన్నపం చేస్తున్నారు: లిటికెట్ల పంపిణీలో అభ్యర్థి యొక్క 'డబ్బు బలం' కంటే, 'ప్రజలకు సేవ చేయాలనే బలం'లికే ప్రాధాన్యత ఇవ్వాలి. పార్టీ నాయకులకు ప్రజల విన్నపం: "డబ్బును చూసి టికెట్ ఇవ్వకండి" కవ్వాల్ గ్రామ ప్రజలు మరియు విజ్ఞత కలిగిన పౌరులు పలు పార్టీల నాయకులకు, ముఖ్యంగా ఎమ్మెల్యేలకు, ఈ ఎన్నికల సందర్భంగా కింది సందేశాన్ని బలంగా వినిపిస్తున్నారు: "మీ పార్టీ తరపున సర్పంచ్ టికెట్‌ను కేటాయించేటప్పుడు కేవలం 'సర్పంచ్‌కి డబ్బు ఉంది కదా' అని డబ్బున్న వారిని ఎన్నుకోవద్దు. అలాగే, 'మాకు ఎమ్మెల్యే ఫండ్ ఉంది, మేము చూసుకుంటాం' అని హామీ ఇచ్చి, చివరకు ప్రజలను పట్టించుకోని వారికి కూడా టికెట్ ఇవ్వకండి." సేవా భావానికే ప్రాధాన్యత: ఏ అభ్యర్థి అయితే నిజాయితీగా, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తాడో, గ్రామాన్ని అభివృద్ధి చేయగల సత్తా ఉంటుందో, అలాంటి వారికి మాత్రమే టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. పార్టీ గౌరవం ముఖ్యం: ఎవరికైతే మనము ఎన్నుకొని గెలిపిస్తామో, వారు తమ పార్టీ పేరును, పార్టీ సిద్ధాంతాలను నిలబెట్టేవారుగా ఉండాలి. ప్రజల దగ్గర డబ్బులు తీసుకొని, ఆ తర్వాత దుర్భాషలాడి, పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే నాయకులు మాకొద్దని స్పష్టం చేస్తున్నారు. పార్టీలు కేవలం తమ పార్టీ పేరు దక్కించుకోవాలని అనుకుంటే, డబ్బున్న వారిని కాకుండా, నిజంగా ప్రజా సేవకులైన వారిని ఎన్నుకోవాలని కవ్వాల్ ప్రజలు వేడుకుంటున్నారు.



**గత పాలన – ఇప్పటి అవసరం: ఓ సారి గుర్తుచేసుకోండి!**

గ్రామ ప్రజలు ఓటు వేయడానికి ముందు, గతంలో ఉన్న సర్పంచులు ఎవరు? వారు చేసిన పనులు ఏమిటి? అనే అంశాలను నిష్పక్షపాతంగా బేరీజు వేసుకోవాలి. నిజమైన అభివృద్ధి: గ్రామంలో తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక అవసరాలను ఎవరు మెరుగుపరిచారు? కేవలం పేరుకు కాకుండా, ప్రజలందరికీ ఉపయోగపడే పనులు చేసింది ఎవరు?

**అక్రమాలకు పాల్పడే వారిని తిరస్కరించండి:**

ప్రభుత్వ స్థలాలను అమ్ముకొని, ప్రభుత్వ ఆస్తులను (మనందరి హక్కును) దుర్వినియోగం చేసుకునే వారిని ఎన్నుకోకూడదు. బెదిరింపులకు పాల్పడే వారిని దూరం పెట్టండి: ఎన్నికల ముందు డబ్బులు పంచి, ఆ తర్వాత బెదిరింపులకు పాల్పడే వారిని, పనులు చేయకుండా సాకులు చెప్పి దండాలు పెడుతూ ఓట్లు అడుక్కునే వారిని మనం వారికి ఓట్లు వేయకూడదు. గతంలో జరిగిన అవమానాలను గుర్తుచేసుకోండి: ఎలక్షన్ అయిన తర్వాత డబ్బులు ఖర్చు చేశానని చెప్పి, ఓటు వేయని వారిని నానా బూతులు తిడుతూ, చెప్పు లేపి అవమానించిన ఘటనలను ప్రజలు మర్చిపోలేదు. ఇకపై అలాంటి వారికి అవకాశం ఇవ్వకూడదు.

**ఓటు – మన ఆయుధం, బుద్ధి చెప్పే సమయం ఇదే!**

ప్రస్తుత ఎన్నికల సమయాన్ని గ్రామ ప్రజలు 'బుద్ధి చెప్పే టైం' గా భావించాలి. స్పష్టమైన ఆలోచనతో ఓటు వేయండి: ఎవరో ఏదో చెప్పారని, లేదా తాత్కాలిక ప్రయోజనాలకు లొంగిపోకుండా, ఎన్నుకునే వారిని స్పష్టంగా ఆలోచించి ఓటు వేయాలి. సేవ చేయాలనే తపన ఉన్న నాయకులు: వ్యక్తిగత లాభం కంటే ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న వారిని, నిజాయితీగా పని చేయగలిగే వారిని ఎన్నుకోవాలి. కవ్వాల్ గ్రామ ప్రజలకు విన్నపం: ఈ ఎన్నికల్లో మీ ఓటును అత్యంత విలువైన ఆయుధంగా భావించండి. ఓటు ద్వారా, తమ స్వార్థం కోసం పాటుపడే నాయకులకు గుణపాఠం నేర్పండి. నిజాయితీ, అభివృద్ధి, పారదర్శకత – ఈ మూడు లక్షణాలు ఉన్న అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారానే కవ్వాల్ భవిత ఆశించిన దిశగా పయనిస్తుంది.

# కోర్టులో కేసు ఉండగా ఇంటి నిర్మాణానికి జీపీ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు

**-అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలలి**

**-భూ బాధితుడు దుర్గం తిరుపతిలి**

**వాంకిడి, నవంబర్ 26:- (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలోని హనుమాన్ బస్తీ కాలనీలో భూ వివాదం, అక్రమ అనుమతుల అంశంపై భూ బాధితుడు దుర్గం తిరుపతి జిల్లా కేంద్రంలోని ప్రజా వాణి లో జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే ఫిర్యాదు చేశారు. తన తండ్రి దుర్గం భిక్క పేరున సర్వే నంబర్ 117లో 52ఐ60 అడుగుల స్థలం ఉండగా, రామగిరి రామగిరి గోవర్ధన్ నకిలీ వేలిముద్రలతో బాండ్ పత్రం సృష్టించి స్థలాన్ని ఆక్రమించాడని ఆయన ఆరోపించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న గోవర్ధన్, ముదిశెట్టి మమత, వనపర్తి యాదవ్‌ల పై తన తల్లి దుర్గం రాజుబాయి ఇప్పటికే కోర్టులో కేసు వేయగా, కోర్టు పరిధిలోనే ఉన్న స్థలాన్ని యాదవ్ అనే వ్యక్తి 14.03.2024న ఆకుల చంద్రశేఖర్‌కు విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఆ క్రమంలో చంద్రశేఖర్ గ్రామపంచాయతీ నుంచి భవన నిర్మాణ అనుమతి కోరగా, కార్యదర్శి





శివకుమార్ 03.08.2024న నోటీసు జారీ చేశారు. దీనిపై తిరుపతి తమ్ముడు దుర్గం సికిందర్ 17.08.2024న అభ్యంతరం వ్యక్తం చేయగా, ఆధారాలు సమర్పించాలని పంచాయతీ కోరింది. బాధితులు 23.09.2024న పత్రాలు సమర్పించడంతో జి పి భవన అనుమతిని నిరాకరించింది. అయితే, అనుమతి లేకుండా చంద్రశేఖర్ నిర్మాణాన్ని కొనసాగించడంతో జిపి 30.12.2024న పనులు నిలిపివేయాలని నోటీసు జారీ చేసినా, ఆయన పట్టించుకోకుండా మూడంతస్తుల భవనాన్ని నిర్మించారని తిరుపతి పేర్కొన్నారు. ఇంకా, కోర్టు కేసు పెండింగ్‌లో ఉండగా గతంలో అనుమతి నిరాకరించిన గ్రామ కార్యదర్శి ఈ నెల 13.09.2025న నిర్మాణానికి అనుమతి జారీ చేయడం అవకతవకలకే నిదర్శనమని ఆరోపించారు. మండల ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులకు కూడా వినతిపత్రాలు సమర్పించినట్టు దుర్గం తిరుపతి తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమంగా అనుమతులు జారీ చేసిన వాంకిడి కలాన్ గ్రామపంచాయతీ కార్యదర్శి మండల ఎంపీఓ లపై తక్షణ చర్యలు తీసుకో లని పాలనాధికారిని కోరుతున్నారు.

# సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా నరేంద్రమోడీ పాలన : అల్లూరి రామరాజు

**కూకట్‌పల్లి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)**

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రతలను పరిరక్షించేందుకై ప్రధాని నరేంద్రమోడీ విశేషంగా కృషి చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్ జిల్లా స్థాయి పాదయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, వీరమల్ల కేశవరావు, 123 డివిజన్ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్, చెన్నమనేని స్రవంతి, కుమార్ యాదవ్, నర్సింహచారి, డి.నర్సింగ్ రావు, ఏ.గోపాల్ రావులతో కలిసి బుధవారం అల్లూరి రామరాజు పాల్గొని మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సర్దార్ పటేల్ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ దేశాన్ని సమైక్యంగా అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నదన్నారు. ఎన్నోఏళ్లుగా దేశాభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారిన అనేక సమస్యలను బీజేపీ సర్కార్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చి సుస్థిరమైన పాలన అందిస్తున్నదని తెలిపారు. పటేల్ అఖండ భారత్ దృష్టి, జాతీయ ఏక్తా స్ఫూర్తిని ప్రతి భారతీయుడు ఆచరణలో పెట్టాలన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాషాయ జెండా రెపరెపలాడుతోందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి అధికార



పగ్గాలు అందించాలని ఈ సందర్భంగా రామరాజు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధన్ లో పలు బెల్ట్ షాపులపై ఎన్ఫోర్స్మెంట్ అండ్ ఎక్సైజ్ శాఖ పోలీసులు తనిఖీలు

**తెలంగాణ తెలుగు దినపత్రిక బోధన్ నవంబర్. 26.**



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పలు బెల్ట్ షాపులపై మరియు కళ్ళు దుకాణాలపై తనిఖీ నిర్వహించారు. ఇ ట్టి తనిఖీలో భాగంగా బోధన్ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన సాయ గౌడ్ అనే వ్యక్తి కల్లులో మందు ఉండడం గమనించి ఆ యొక్క దుకాణం వ్యక్తిపై కేసు నమోదు చేశారు అదే 13వ వార్డుకు సంబంధించిన వ్యక్తి మద్యం అమ్మడంతో ఆ యొక్క లిక్కర్ అమ్ముతున్న వ్యక్తిని కళ్ళు అమ్ముతున్న వ్యక్తిని ఇద్దరిని అరెస్టు చేసి బోధన్ ఎక్సైజ్ శాఖ ఆఫీస్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేశారు ఇన్ఫోర్స్మెంట్ ఎస్ఐ రాములు వారి బృందంతో పట్టుకున్నారు

# బోధన్ పట్టణంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**తెలంగాణ తెలుగు దినపత్రిక. నవంబర్ 26.**



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బురుడు గల్లీలో వెలిసిన పోచమ్మ పురాతన ఆలయ నిర్మాణానికి ఈరోజు ఉదయం భూమి పూజ నిర్వహించరు. మహాలక్ష్మి ట్రస్టు పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది పోచమ్మ ఆలయ ప్రాంగణంలో తెల్లవారుజామున నుంచి ప్రత్యేక పూజలు చేశారు పోచమ్మ ఆలయం సిటీలోవస్థకు చేరిన ఆలయాన్ని నిర్మించాలని సంకల్పంతో మహాలక్ష్మి ట్రస్ట్ పట్టణ అభివృద్ధి కమిటీ వారు ముందుకు వచ్చారు. చైర్మన్ గంగాధర్ పట్వారి గమరంపేట శీను బీర్కూర్ శంకర్ బుజ్జి.. మరియు వార్డు సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సుబ్రహ్మణ్యస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా జీవించాలి : అల్లూరి రామరాజు

**కూకట్‌పల్లి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)**



సుబ్రహ్మణ్యస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా బుధవారం భక్తులతో కలిసి స్వామివారికి అభిషేకం నిర్వహించిన సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల కష్టాలు తొలగిపోయి ఆనందోత్సాహాలతో ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా అల్లూరి రామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ అభ్యర్థిగా రాపోలు భాస్కర్






**బోధన్ పట్టణం తెలంగాణ దినపత్రిక నవంబర్ 26**

బోధన్ పట్టణంలో హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ స్థానిక న్యాయ సముదాయ కార్యాలయం లో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . తెలంగాణ రాబోయే బార్ కౌన్సిల్స్ ఎన్నికలలో 25 మంది మెంబర్లను ఒక చైర్మన్ ను ఎన్నిక పడతారని తెలియజేస్తూ తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేయుచున్నందున రాపోలు భాస్కర్ బోధన్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ సమక్షంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. 2026 సంవత్సరంలో నిర్వహించే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలో సభ్యునిగా పోటీ చేస్తుందన్న స్థానిక అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సభ్యులు మద్దతు ప్రకటించాలని కోరినారు. ఈ సందర్భంగా రాపోలు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది వేల ఐదువందల అడ్వకేట్స్ అనేక సమస్యలతో బాధపడు తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 50 వేల అడ్వకేట్ హెల్త్ కార్డులు హెల్త్ ఇన్సూరెన్స్ లేనటువంటి పరిస్థితి ఉన్నది. అదేవిధంగా లీగల్ ఇన్ పవర్ మెంట్ పెంచటానికి. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు నిర్వహించడానికి ప్రత్యేక చట్టం తెచ్చేందుకు పోరాడుతున్నానని తెలిపారు. న్యాయవాదుల కు ఆరోగ్యపరంగా ప్రత్యేక హాస్పిటల్స్. ఆరోగ్య భద్రతపై ఆరోగ్య బీమా న్యాయవాదుల మరణానంతర లబ్ధిని 20 లక్షలకు పెంపునకు వంటివి రిటర్మెంట్ అయిన. న్యాయవాదులకు పెన్షన్స్ బెనిఫిట్స్ కొరకు ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇండ్లు, గృహ స్థలాలు ప్రభుత్వం ద్వారా పొందుటకు కృషి చేస్తా అని అన్నారు . రాష్ట్రంలోని జూనియర్ న్యాయ వాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారి సంక్షేమం ఆర్థిక భద్రత కోసం నెలకు ?5,000 నుండి ?10,000 వరకు స్టైఫెండ్ ఇవ్వుటకు న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా ప్రత్యేక అడ్వికెట్స్ అకాడమీ ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్. బోధన్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, సభ్యులు, దేశాయ్, ఈశ్వర్, కోటి, విద్యాసాగర్, సమ్మయ్య , న్యాయ వాదులు పాల్గొన్నారు.

# మహిళలను మహారాణులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు.**



**నేరేడుచర్ల, నవంబర్ 26 తెలంగాణ పత్రిక**

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం,మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని మేడారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా కృష్ణారావు అన్నారు.మేడారం గ్రామంలోని గ్రామ పంచాయతీలో ఇందిరా మహిళ శక్తి పథకాన్ని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మండల నాయకులు పారేపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మహిళల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పెద్ద పీఠ వేస్తుందన్నారు.మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ,పెట్రోల్ బంకులు,రైస్ మిల్లులు,సోలార్ ప్యాంట్లు ఏర్పాటు,పాడి పరిశ్రమలు,వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు,రాష్ట్రంలో మహిళలకు ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం ప్రయాణం కల్పిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచి కట్టా కమలమ్మ,కట్టా ఝాన్సీ,రమాదేవి,కొనకంచి నాగేశ్వరావు,కటికోల సైదులు,కటికోల ఝాన్సీ,జ్యోతి,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

## కేసీఆర్ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)




ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని గుర్తు చేస్తూ ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివాస్ కు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కూర్మయ్యగారి నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తెలంగాణ భవన్ లో బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు సమావేశమై కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ తన ప్రాణాలను సైతం అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. కేసీఆర్ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా మనందరం కృషి చేయాలని, ఈనెల 29వ తేదీన దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవాస భారతీయులు..కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులకు ఘన సన్మానం

-శాలువాతో సత్కరిస్తున్న బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

జయశంకర్, భూపాలాపల్లి జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక) (నవంబర్, 26)



ప్రవాస భారతీయులు..కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు నాతి శ్రీనివాస్ గౌడ్ బుధవారం వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారి దేవస్థానంకు విచ్చేసిన సందర్భంగా బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. అమెరికాలో స్థిరపడిన గౌడజాతి ఆణిముత్యం..రాష్ట్రంలో ఎన్నో గౌడ నిరుపేద కుటుంబాలు కష్టాలలో, ఆపదలో ఉన్నప్పుడు నేనున్నానంటూ ఆదుకుంటున్న గౌడ జాతి ముద్దుబిడ్డ, ప్రవాస భారతీయులు, కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (కానా) సభ్యులు నాతి శ్రీనివాస్ గౌడ్ అని వేణుగోపాల్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ సభ్యులు బక్కి అవినాష్, 11 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ లు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్

- పలువురి శుభకార్యాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..
- మెడికల్ షాపు, ప్రింటింగ్ ప్రెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక: (నవంబర్, 26)



భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మరియు గణపురం మండలాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. భూపాలపల్లి మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నేత బాషవేన గంగరాజు ఇద్దరి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామంలో బావు మల్లయ్య నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నారు. భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీ అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగిన దయ్యాల శంకర్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. పుష్ప గ్రాండ్ లో పడిదల బాపురావు గారి మనుమడి వివాహ వేడుకలో పాల్గొన్నారు. మంజూరునగర్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కాలనీ నామఫలకాన్ని ప్రారంభించారు. మంజూరునగర్ లో లోటస్ మెడికల్ షాపును ప్రారంభించారు. మొరంచపల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరిగిన పోల్సాని లింగారావు కుమారుడు కోటి వివాహ వేడుకలో పాల్గొన్నారు. గణపురం మండల కేంద్రంలోని ధర్మారావుపేట రోడ్డులో యాదగిరికి చెందిన ప్రింటింగ్ ప్రెస్ టెంకాయ కొట్టి ప్రారంభించారు.

## కత్తితో దాడి చేసి వ్యక్తి దారుణ హత్య..!

మల్లాపూర్ నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం వ్యక్తి హత్య స్థానికంగా సంచలనం రేపుతోంది. మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లికొండ మల్లయ్య (52) ను కత్తితో దాడి చేసి హతమార్చినట్లు సమాచారం. ఈ సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలనలు ప్రారంభించారు. దహత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే మల్లయ్యను భార్యే హతమార్చినట్టుగా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం

-భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత & అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్

జయ శంకర్, భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక:(నవంబర్, 26)

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాయడం వల్ల నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి లో ఉన్న నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా రాజ్యాంగని రాయడం జరిగింది 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించి ప్రజాస్వామ్యంలో మనిషిగా గుర్తించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈరోజు భారతదేశంలో ఉన్నటువంటి పౌరులు అందరు సమాన హక్కు కల్పించింది కుల మతాలకు అతీతంగా సమాజంలో ఉన్న మానవులంతా ఒకటేనని రాసినటువంటి గొప్ప వ్యక్తి ఆరోజు రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాయకుండా ఉండి ఉంటే భారత దేశంలోని ప్రజలు ఈ విధంగా ఉండేవారు కాదన్నారు ఈ



కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారి రాజు, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి అభినందనీయం

-నేమూరి మహేష్ గౌడ్ చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 26తెలంగాణ పత్రిక



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజు చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ రోడ్ నెంబర్ 1 లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ వ్యాప్త కాలనీల అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషికి డివిజన్ కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి పండాల శివకుమార్ గౌడ్ కాలనీ అధ్యక్షులు యావపురం రవి కరుణాకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి సాదిక్ వెంకటేష్ శ్రీశైలం నరేంద్ర గౌడ్ వంశి రెడ్డి సరా అనిల్ ముదిరాజ్ గంప కృష్ణ కనకరాజు గౌడ్ బుచ్చన్న గారి శ్రీకాంత్ రెడ్డి ప్రసాద్ రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన ఎంపీ ఈటల రాజేందర్

-ఘట్కేసర్ రైల్వే ప్రాజెక్టుల కోసం వినతిపత్రం ఇచ్చిన ఈటల రాజేందర్ ఏనుగు సుదర్శన్ రెడ్డీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 26 తెలంగాణ పత్రిక



బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి రైల్వే శాఖ పరిధిలోని పలు అంశాలను ఎంపీ తో విన్నవించిన అంశాలపై అశ్వినీ వైష్ణవ్ తో న్యూఢిల్లీలో ఆయన ఆఫీసులో భేటీ అయ్యి చర్చించడం జరిగింది ఇందులో భాగంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు పలు జిల్లాలకు అనుసంధానంగా ఉండే మొట్టమొటది ప్రాంతం ఘట్కేసర్ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది ఈ ప్రాంతంలో పలు ఉన్నత విద్యా సంస్థలు సాఫ్ట్వేర్ కంపెనీలలో పనిచేసే ఉద్యోగులను ప్రయాణాలు కొనసాగిస్తున్నారు ఎంఎంటిఎస్ కు సంబంధించి ఘట్కేసర్ నుంచి లింగంపల్లికి అదనపు ట్రిప్పులు లేదా సికింద్రాబాద్ కు ఎంఎంటీఎస్ సర్వేశ్వర నడపాలి ఎన్ఎఫ్సీ వద్ద ఎన్ ఎఫ్ సి వద్ద ఆర్ఓబి నిర్మాణము చేపట్టాలి నాలుగు ఫ్లాట్ ఫామ్ లో 14 రైల్వే సర్వీసులతో అనునిత్యం బిజీగా ఉండే ఘట్కేసర్ రైల్వేస్టేషన్లో ఫుట్వర్ బ్రిడ్జ్ నిర్మాణము చేపట్టాలి రిసాలా బజారు కౌకూరు తూముకుంట కొంపల్లి యాప్రాల్ దూలపల్లి వంటి ప్రాంతాలకు అనవుగా ఉండే విధంగా రాయలసీమ ఎక్స్ప్రెస్ ను ఆపాలి

## రాజ్యాంగ పరిరక్షణ ,దేశ అభివృద్ధికి కట్టుబడి చేయాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 26 ,

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని



సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని , అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను



సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనం గా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## రాజ్యాంగం ఇచ్చిన ప్రాధమిక హక్కుల అమలు కోసం వాటి రక్షణ కోసం పోరాడాలి

-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్ నవంబర్ 26(తెలంగాణ పత్రిక)

రాజ్యాంగం ఇచ్చిన ప్రాధమిక హక్కుల అమలు కోసం , వాటి రక్షణ కోసం పోరాడాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం అన్నారు. బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని, రాజ్యాంగ పీఠిక విలువలను ప్రతి ఒక్కరు కాపాడు కోవాలని అన్నారు.రాజ్యాంగాన్ని కాపాడాలి,మనువాద రాజ్యాంగం ఏర్పడే ప్రమాదం నుండి రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి కాపాడు కోవాలిని,రాష్ట్రాలను మున్సిపాలిటీ స్తాయిగా మార్చిన విధానాలను తిప్పి కొట్టాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని,పాలకులు ధ్వంసం చేసిన రాజ్యాంగ వ్యవస్తలను, వాటి విలువలను పరిరక్షించు కోవాలని సూచించారు. పాలకుల అక్రమ,ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసి,అంతిమంగా సామ్యవాద విలువలను కలిగిన రాజ్యాంగ ఆదేశిక సూత్రాలను పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు



గొర్రె థామస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్,హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు, తాళ్ళపల్లి ఐలయ్య, గొర్రె తిరుపతి, రేణుకుంట్ల ప్రసాద్, మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు, మండల కో కన్వీనర్ దాట్ల రాజు, మాదుగుల కిరణ్, శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శక్తిని బలోపేతం చేయండి
# సీఎం రేవంత్ రెడ్డి సూచనలు

జుక్కల్ ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన ఏలే మల్లికార్జున్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏలే మల్లికార్జున్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక మార్గదర్శకాలు అందించారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా యువతను కలుపుకొని పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలపర్చేందుకు కృషి చేయాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.



## ఖమాన గ్రామంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

వాంకిడి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలం ఖమాన గ్రామం లోని నాగ్ సేన్ బుద్ధ విహార్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి అర్పించి నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో రాజ్యాంగ విలువలను ప్రజలకు చేరవేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ తుది ముసాయిదా సభకు సమర్పించిన సందర్భంగా అంబేద్కర్ గారు చేసిన కీలక వ్యాఖ్యలను స్మరించుకున్నారు. రాజకీయాల్లో సమానత్వం ఉన్నా, ఆర్థిక%-%సామాజిక జీవితంలో అసమానతలు కొనసాగుతున్నాయనే విషయాన్ని ఆయన హెచ్చరించినట్లు పేర్కొన్నారు. “ఒక మనిషికి ఒక ఓటు, ఒక ఓటుకి ఒకే విలువ ఉన్న ప్రజాస్వామ్యంలో, ఆర్థిక అసమానతలు ఉండటం ప్రమాదకరం” అని అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ వైరుధ్యాన్ని తొలగించకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఇచ్చిన హెచ్చరికను స్పష్టం చేశారు. రాజ్యాంగ దినోత్సవం రోజు ప్రతి పౌరుడు ఈ సందేశాన్ని ఆచరణలో పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. సమాజ పెద్దలు, మహిళలు , యువతీ యువకులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలు అన్ని కలిసి సంగారెడ్డి కలెక్టరేట్లో కార్మిక సంఘాల ఆందోళన

సంగారెడ్డి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..




కార్మికులపై కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసిన నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు బుధవారం కలెక్టరేట్ సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆందోళనకు దిగాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మికులను శ్రమ దోపిడీ చేయించుకొని వారి జీతాలను ఎగ్గొట్టి బడా కాంట్రాక్టులకు బడా బాబులకు ఇస్తున్నటువంటి డబ్బులు వేతనాన్ని ఎందుకు అడ్డుకోకూడదని వారు ప్రశ్నించారు. ఎప్పటినుంచో పోరాడుతుంటే కేంద్ర ప్రభుత్వం మండివైఖరి వేయడం లేదని ఇలాంటప్పుడు అన్ని రాష్ట్రాల్లో లేబర్ చట్టాలలో మార్పు వచ్చేవరకు పోరాడుతామని కార్మిక సంఘాలు తెలిపాయి. ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాము లు, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలీసులు సర్వం సిద్ధం

సంగారెడ్డి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లాలో మూడు విడతల్లో జరిగే పంచాయితీ ఎన్నికల నిర్వహణకు పోలీసులను సిద్ధం చేసినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ బుధవారం తెలిపారు. పోలింగ్ కేంద్రాలను సిఐలు, ఎస్సైలు వెంటనే పరిశీలించాలని, సమస్య ఆత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు. అక్రమ మద్యం, మరియు నగదు పంపిణీ జరగకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఊరు వాడ గల్లి బస్తీలలో జరిగే ఇలాంటి చిన్న చిన్న విషయాలకు కొట్లాటలు జరుగుతాయని ఇలాంటి అప్పుడు సిఐలు ఎస్ఐలు అందరూ కలిసి బందోబస్తు చేస్తూ ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నగదు పంపిన గాని, ఓటర్లకు మద్యం పంపిణీ కానీ ఏ ఒక్కరు చేసినట్లుగా అనుమానం వచ్చినా వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటును ప్రశాంతంగా నచ్చిన వ్యక్తికి వేసుకోవాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

-డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు నడుం బిగించాలి
-క్రమశిక్షణతో చదివి, కన్నవారికి పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతులు తేవాలి
-మోషన్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హన్మకొండ ఎస్ఐ పరుశురాములు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక( నవంబర్, 26)



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుం బిగించాలని హన్మకొండ ఎస్ఐ పరశు రాములు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ పట్టణంలోని నయీమ్ నగర్ లో గల మోషన్ కాలేజీలో డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరశు రాములు మాట్లడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు లావాదేవీలపై కన్నేసి, సైబర్ నేరానికి పాల్పడుతున్నారని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డట్లయితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు, యువకులను టార్గెట్ చేసుకొని కొంతమంది దుర్మార్గులు వివిధ రూపాల్లో వారికి డ్రగ్స్ ను అలవాటు చేస్తున్నారని, దీంతో తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ కు అలవాటు పడి అనేకమంది విద్యార్థులు వారి బావి భారత జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి దుర్మార్గుల చెరలో పడకుండా, డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ, ఉన్నతమైన స్థానానికి ఎదిగి, దేశానికి కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఎస్ఐ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమం లో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కాలేజ్ సిబ్బంది సుమన్, రాజు, రమేష్ గౌడ్, ఏఎస్ఐ రఘునాథ్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌ను వసుంధర యాదవ్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 26:




ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం నాడు సత్తుపల్లి ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె అన్ని స్టేషన్ రికార్డులను సమీక్షించారు, స్వాధీనం చేసుకున్న వాహనాలను ధృవీకరించారు మరియు సీసీ ఎన్టీ ఎస్2.0, ఈ-సమ్మన్స్ మరియు టీఎస్ సిపిఓ లను కఠినంగా ఉపయోగించాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎఫ్ ఐ ఆర్ లను పరిశీలించి, చురుకైన పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని, రౌడీ-షీటర్లపై నిఘా ఉంచాలని బృందాన్ని ఆదేశించారు. సమర్థవంతమైన క్షేత్ర పర్యవేక్షణ కోసం కానిస్టేబుళ్లను గ్రామ పోలీసు అధికారులు (విలేజ్ పోలీస్ ఆఫీసర్లు)గా నియమించాలని ఆమె ఎస్ హెచ్ ఓని ఆదేశించారు. స్థానిక నిఘాను బలోపేతం చేయడానికి సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు కోసం కమ్యూనిటీ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించాలని కూడా ఏ సీ పి సిబ్బందిని ఆదేశించారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను త్వరగా స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. తరువాత, ఆమె పోలీస్ స్టేషన్ పరిమితులను సందర్శించి, దానిని పూర్తిగా తనిఖీ చేశారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక





ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వడక్ పల్లి గ్రామ పరిధిలో రెండు కోట్ల 45 లక్షల లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం బొమ్మన కుంటలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు, వడక్ పల్లి లో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన అంతర్గత రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో హై లెవెల్ బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌలిక వసతులతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఇంజనీరింగ్ డిఇ వెంకటరమణ, పంచాయతీరాజ్ విభాగం డి ఈ సురేష్, సీనియర్ నాయకులు మల్లేష్, పాండు, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రామిరెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మండల శాఖ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 26



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అన్నీ గ్రామాల్లో ప్రతిబూత్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి పిలుపు మేరకు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు కాబట్టి వాటిని వివరిస్తూ కరపత్రాలను అన్నీ గ్రామాల్లో ప్రజలకు ఇచ్చి సంతకాలు స్వీకరించి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్,ముస్కారి కిషోర్,వంగరి సాంతారం పాల్గొన్నారు.

## అనువర్తిత గణితంలో శ్రీనివాసరెడ్డికి పీహెచ్డీ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. న్యూటోనియన్ కాని ద్రవాలలో వేడి, ద్రవ్యరాశి బదిలీ ప్రవాహ సమస్యల సంఖ్యా విశ్లేషణపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.
డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం వివిధ ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో ముఖ్యమైన అనువర్తనాలను కలిగి ఉన్న న్యూటోనియన్ కాని ద్రవాల సంక్లిష్ట ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ప్రస్ఫుటిస్తోందన్నారు.

## భారత రాజ్యాంగం తోనే సమాజంలో గౌరవం

-మండల గ్రంథాలయ పాఠకులు

వాంకిడి,నవంబర్ 26 (తెలంగాణ పత్రిక):-



భారత రాజ్యాంగం ఆమోదం పొందిన సందర్భంగా 76వ వార్షికోత్సవాన్ని వాంకిడి మండల కేంద్రంలోని గ్రామ గ్రంథాలయంలో పాఠకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాణం, దాని విలువలు, పౌర హక్కులు-పట్టుదలలపై స్పష్టంగా చర్చించారు. స్థానిక పాఠకులు పాల్గొని రాజ్యాంగ పీఠికను సమూహంగా పఠించారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకను మరింత విస్తృతంగా నిర్వహించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వడ్లూరి విలాస్, ఉప్రే దీప్ రత్న, సాయి, దుర్గం చమల్ , ఉప్రే పవన్ తదితరులు పాల్గొన్నారు

## బీరంగూడలో దుకాణ సముదాయం శంకుస్థాపన

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక



బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో కొత్తగా నిర్మించనున్న దుకాణ సముదాయం కోసం ఈ రోజు ఉదయం శుభ సమయంలో భూమి పూజ, శంఖు స్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్ పాల్గొని వేదమంత్రోచ్చారణల మధ్య పూజలను నిర్వహించారు. దేవాలయం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ దుకాణ సముదాయం నిర్మాణాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా నూతన డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్‌కు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శుభాకాంక్షలు



జుక్కల్ ఆర్సి నవంబర్ 25 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తో కలిసి బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జిల్లా కాంగ్రెస్ బలోపేతంలో ఏలే మల్లికార్జున్ పాత్రను అభినందించారు. సమన్వయంతో పనిచేయడం ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని, జిల్లాలో పార్టీ శక్తిని విస్తరించే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకుడు సాయి పటేల్, అమెరికా ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు భుజంగారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

దేవరుప్పుల, నవంబర్ 26 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు పి రాధిక మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి అరుణాకర్, హరిత కుమారి, చైతన్య, రహీమున్నీసా, సలేహబాను, అనురాధ, భవాని, సైదులు, నరేష్, రవీందర్, పులి వెంకటేశ్వర్లు, మహేష్, ఉదయ్, రాపోలు శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన....

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 26:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఈరోజు గ్రామంలో ఉన్న ప్రజలు మరియు భక్తుల మధ్య కోలాహలంగా, అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విచ్చేస్తున్న సందర్భంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగతాన్ని పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, వాసంశెట్టి గోవిందు, శ్రీరామ్, లక్ష్మీనారాయణ, తిరందాసు విష్ణు, షేక్ ఫయాజ్ మరియు గ్రామస్తులు, కోలాట బృంద మహిళలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ లా కాలేజీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

విష్ణున్యూస్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 26, తెలంగాణ పత్రిక



డిచ్ పల్లి తెలంగాణ యూనివర్సిటీ లా కళాశాలలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. న్యాయ కళాశాల ప్రొఫెసర్ జెట్లింగ్ ఎల్లోసా, డాక్టర్ స్రవంతి న్యాయ విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు.. రాజ్యాంగం అమలుకు పూర్వం తర్వాత వచ్చినటువంటి హక్కుల గురించి స్వేచ్ఛ స్వేచ్ఛ స్వాతంత్రం సౌభ్రాతృత్వం గురించి ఈ సందర్భంగా ప్రొఫెసర్లు వివరించారు.. రాష్ట్ర పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పల రవి, తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు తర్ల లక్ష్మణ్, యూనివర్సిటీ అధ్యక్షులు నరేందర్, ఉపాధ్యక్షులు రాజారెడ్డి, న్యాయ కళాశాల విద్యార్థులు అరుణ్ తేజ, రాజు, లావణ్య, రేష్మ, మనోజ్ వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది..

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు.... రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని







-ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు.

-పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్.

ఏటూరునాగారం (ములుగు) నవంబర్ 26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు.

**ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటీ,**

జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపథ్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి ఇంచార్జి శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

-ఎమ్మెల్యే జిఎంఆర్

-రాజ్యాంగ దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక

భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని..బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగం ద్వారా ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కట్టర్ ఛాయ్ వాలా నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 26తెలంగాణ పత్రిక

కాప్రా లో శివ నూతనంగా ఏర్పాటు చేసిన కట్టర్ ఛాయ్ వాలా నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పలువరు నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయుల ఆత్మ మన రాజ్యాంగం- సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్

కోదాడ:నవంబర్ 26(తెలంగాణ పత్రిక)





మన రాజ్యాంగం భారతీయల ఆత్మ అని,అది అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. బుధవారం కోదాడ కోర్టులో జరిగిన రాజ్యాంగ దినోత్సవం మరియు లా డే సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న ఆమోదించబడిన మన రాజ్యాంగం కాలానుగుణంగా కొన్ని మార్పులు చోటు చేసుకున్నా తన మౌళిక స్వరూపం మాత్రం కోల్పోలేదన్నారు.రాజ్యాంగాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందన్నారు.రాజ్యాంగం న్యాయవాదుల స్వర్గమనే నానుడిలో న్యాయవాదులు రాజ్యాంగం అమలులో,రక్షణలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణ లో న్యాయవ్యవస్థ కీలకం గా పని చేస్తుందన్నారు.రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ ఘనమైన కృషి చేశారని,వారి సేవలను నేటి తరం గుర్తుంచుకోవాలన్నారు.లా డే మరియు రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకుని రాజ్యాంగ ప్రవేశిక ను చదివి,రాజ్యాంగం ను కాపడతామని ప్రమాణం చేయడం జరిగింది.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్య,1వ,2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎండి. ఉమర్, సయ్యద్ జకీయా సుల్తానా, రెండవ తరగతి మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, న్యాయవాదులు నాళం రాజన్న, ఎస్ వి చలం,గోవర్ధన్, బండి వీరభద్రరావు,మంద వెంకటేశ్వర్లు,పాషా,ప్రసాద్,రేణు,కోర్టు సిబ్బంది సౌమ్య,కె.రజని,సోహెల్, భరత్, మౌనిక,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం సర్వీస్ గన్ తాకట్టు పెట్టిన ఎస్ఐ..?

(తెలంగాణపత్రికనవంబర్ 26 మ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హైదరాబాద్ అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ భాను ప్రకాష్‌కు చెందిన సర్వీస్ తుపాకీ అదృశ్యం కావడం తీవ్ర సంచలనం రేపింది. అయితే ఈ ఘటన వెనుక ఉన్న అనుమానాస్పద విషయాలు వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. దొంగతనం కేసు విచారణలో భాగంగా అసలు విషయం బయటికి రావడం.. డబ్బుల కోసమే సర్వీస్ గన్ ని తాకట్టు పెట్టారో..? లేదా అమ్మేశారో అనే అనుమానాలు హాట్ టాపిక్ గా మారాయి. జనవరిలో జరిగిన ఒక దొంగతనం కేసులో ఎస్ఐ భాను ప్రకాష్ స్వాధీనం చేసుకున్న బంగారం రికార్డుల్లో నమోదు కాలేదని పోలీసులు గుర్తించారు. ఈ నిర్లక్ష్యం బయట పడడం.. అదే సమయంలో అతని సర్వీస్ తుపాకీ కూడా కనిపించకపోవడంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. ఒకేసారి బంగారం, తుపాకీ రెండూ గల్లంతవడంతో ఇది కేవలం సాధారణ నిర్లక్ష్యం కాదని అధికారులు భావిస్తున్నారు. తాకట్టు పెట్టారా..? ఎస్ఐపై అనుమానాలుబిభాను ప్రకాష్ ఇటీవల ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నట్లుగా సహచరులు తెలిపారని సమాచారం. ఈ నేపథ్యంలో రికవరీ బంగారం, సర్వీస్ తుపాకీ రెండింటినీ తాకట్టు పెట్టి ఉండే అవకాశం ఉందని పోలీసులలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక విచారణలో భాను ప్రకాష్ స్పష్టమైన వివరణ ఇవ్వలేదని తెలుస్తోంది. అతని సమాధానాల్లో స్పష్టత లేకపోవడం.. వివరాలు దాచిపెట్టడం వంటి విషయాలు దర్యాప్తు అధికారుల అనుమానాలను మరింత బలపరిచాయి. టాస్క్ ఫోర్స్ విచారణలో కీలక ప్రశ్నలు..ఈ మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు ప్రస్తుతం ఎస్ఐ భాను ప్రకాష్‌ను లోతుగా విచారిస్తున్నారు.



ప్రధానంగా బంగారం నిజంగా ఎంత స్వాధీనం చేశారు..? బంగారాన్ని ఎందుకు రికార్డుల్లో నమోదు చేయలేదు..? సర్వీస్ తుపాకీ ఎప్పుడు చివరిసారి అతని వద్ద ఉందని నిర్ధారణ..? తాకట్టు దుకాణాల్లో CCTV ఫుటేజీలు, రికార్డులు పరిశీలించాలా..? అతను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడనే సమాచారం ఎంతవరకు నిజం...? టాస్క్ ఫోర్స్ ఇప్పటికే పలు తాకట్టు దుకాణాల్లో విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసుల బాధ్యతారాహిత్యంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ కానిస్టేబుల్ మహిళపై అసభ్య ప్రవర్తన చూపిన కేసు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్ఐ సర్వీస్ తుపాకీ గల్లంతవడం పోలీసులపై విమర్శలకు తావిస్తోంది. ప్రజలు, సామాజిక సంస్థలు, న్యాయవర్గాలు పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యత పెరగాలని డిమాండ్ చేస్తున్నారు. చట్టపరంగా చూస్తే ఒక ఎస్ఐ సర్వీస్ ఆయుధాన్ని కోల్పోవడం కఠిన చర్యలకు దారి తీస్తుంది. భాను ప్రకాష్ నిర్లక్ష్యం, అబద్ధం, అక్రమ చర్యలు నిర్ధారణ అయితే సస్పెన్షన్, డిపార్ట్‌మెంటల్ కేసు, IPC ప్రకారం క్రిమినల్ కేసులు అతనిపై మోపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతుండగా భాను ప్రకాష్ మొబైల్ డేటా, కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, తాకట్టు దుకాణాల సీసీటీవీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు.

# ఏండ్లు గడిచిన రోడ్లపై అవస్థలు తప్పవా

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ సెప్టెంబర్ 26 బుధవారం



శ్రీరంగాపూర్ పట్టణంలో శ్రీరంగాపూర్ నుండి పుల్గర్ చర్ల వెళ్లే దారిలో యాదవ కమ్యూనిటీ హాల్ దగ్గర రోడ్డు అద్వాన స్థితిలో ఉన్నందువలన వచ్చిపోయే వాహనాలకు చాలా ఇబ్బందిగా ఏర్పడింది చాలాసార్లు వాహనాలు కిందపడి ప్రయాణికులకు దెబ్బలు తగలడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే కరెంటు రామకృష్ణ ఇంటి వెనకాల నుండి జాలుగా వస్తున్న నీరు రోడ్డుపైనే పారుతా ఉన్నది. దానికి ఒక డ్రైనేజీ ఏర్పాటు చేసి కంట్రోల్ చేయగలరని సంబంధిత అధికారులను కోరుచున్నారు. దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆలోచించి వెంటనే నిధులు మంజూరు చేసి, మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# మధిర నియోజకవర్గం వేమిరెడ్డి వారి వివాహ మహోత్సవం

నూతన వధువరులను ఆశీర్వదించిన:- బాలసాని



ఈరోజు ఉదయం మధిర పట్టణంలో స్థానిక గార్డెన్స్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి - తులసి దంపతుల గార్ల ఏకైక కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు మరియు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## 76వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బాబాసాహెబ్ అంబేద్కర్

# చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

-భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిందని

-కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,26 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి శ్రీమతి రాయరావు మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 76వ రాజ్యాంగ దినోత్సవ పురస్కరించుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు, అధ్యాపకులు శమయ్య, మహేష్ గౌడ్, స్వామి, మదన్ మోహన్, శ్రీనివాస్, మాలతీదేవి, సునీల్, రేణుక, తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



జుక్కల్ ఆర్సి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు భుజంగారి భాస్కర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానం చేశారు.దకామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల ఎంపికైన ఏలే మల్లికార్జున్ కు మంత్రి దామోదర రాజనర్సింహా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

కామారెడ్డి, నవంబర్ 26 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ కార్యదర్శి నాగరాణి అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 11 వ రాజ్యాంగ దినోత్సవాన్ని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దార్శనిక దృష్టితో భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత భావిభారత పౌరులుగా మనందరిపై ఉందని ఆమె తెలిపారు. రాజ్యాంగ అవగాహన కొరకు నిర్వహించిన పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ అన్నారు. విద్య ద్వారానే రాజ్యాంగ విలువ పెంపొందుతుందని డాక్టర్ అంజయ్య బందెల విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. సల్ల ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిషన్, ప్రొఫెసర్ కనకయ్య, డా. మోహన్ బాబు, డా. హరిత, డా. లలిత, డా. నాగరాజు, డా. ప్రతిజ్ఞ, డా. నారాయణ, వైశాలి, డా.పోతన, డా. శ్రీను కేతవత్, డా. ఆఫ్రిన్ బేగం, వెంకట్ రెడ్డి, డా మహిపాల్ యాదవ్, డా. సునీల్ కుమార్, శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# శ్రీనివాస్ నగర్ కాలనీలో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్ కాలనీ 9వ బ్లాక్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ ఏర్పాటుతో దెబ్బతిన్న రహదారి పునర్నిర్మాణం కోసం జిహెచ్ఎంసి ద్వారా సుమారు రూ.40 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. సీసీ రోడ్ నిర్మాణ పనులను ఈరోజు భూమిపూజ చేసి ప్రారంభించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు ఏఈ దివ్య, హబీబ్ జానీ, పీటర్, కావలి నగేష్, రాంజీ, సామ్రాట్, సిఎం మల్లేష్, గారెల శ్రీశైలం, అఫ్సర్, కృష్ణ, సురేష్, రాజు, కాసాల వీరేశం, మల్లేష్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ పెద్ద మజీద్ పునర్నిర్మాణంలో అన్ని రకాలుగా సహకరిస్తా

# ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 26తెలంగాణ పత్రిక





చిల్కానగర్ డివిజన్లోని మసీద్ ఏ అక్సా (చిల్కానగర్ పెద్ద మస్జిద్) అధ్యక్షులు యూసుఫ్ భాయ్ వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపడుతున్న పునర్నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతరం మజీద్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజు కి శాలువాతో సత్కరించి మజీద్ నిర్మాణ పనుల్లో వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ పెద్ద మస్జిద్ ఎంతో ప్రసిద్ధి గాంచిందని దాని పునర్నిర్మాణంలో తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటదని ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తాను ముందుండి సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి మాస శేఖర్ చేర్యాల శ్రీనివాస్ కోకొండ జగన్ సుందర్ అబ్బు బాయ్ అనీఫ్ షఫీ గౌస్ అకినాల చందు బాబా మహమ్మద్ ఫరీద్ మొదలగు వారు పాల్గొన్నారు

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

జన్నారం మండల ప్రతినిధి నవంబర్26(తెలంగాణ పత్రిక)



ధాన్యాన్ని ఎండకు ఆరబోసే సమయంలో రైతులు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని జన్నారం మండలంలోని పొన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య సూచించారు. బుధవారం జన్నారంలోని రేండ్లగూడ, మందపల్లి శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరి ధాన్యంలో తేమ శాతాన్ని ఆమె పరిశీలించారు. ధాన్యంలో 17% తేమ ఉంటేనే కొనుగోలు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని రైతులకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక ఫోకస్

-కాలనీలో విస్తృతంగాపర్యటించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 26 తెలంగాణ పత్రిక



ఉప్పల్ డివిజన్ లోని న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు కాలనీలో వెంటనే రూ.19 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు న్యూ భరత్ నగర్ కాలనీలో బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు కాలనీ లో త్వరలోనే సీసీ రోడ్లను సైతం నిర్మాణం చేపటనున్నట్లు గా ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇవే కాకుండా అభివృద్ధి పనులను చేపట్టి ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించనున్నట్టుగా చెప్పారు కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్ ఏ ఈ రాజ్ కుమార్ శానిటేషన్ డి ఈ సాయి తరుణ్ న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్ కడిగ శేఖర్ఉపాధ్యక్షులు మెట్టు కనకా రెడ్డిసల్లా ప్రభాకర్ రెడ్డి వేముల దుర్గారెడ్డి ,జాయింట్ సెక్రెటరీ దోమకొండ నరసింహులు ఆర్గనైజర్ సెక్రెటరీ కూశంగళ రవి ముదిరాజ్ హరి శంకర్ సుందర్ రావు సోమచారి కల్చరల్ సెక్రెటరీ విగ్రహాల శ్రీకాంత్ చారి ,ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్ పంగ నరసింహారెడ్డి అన్నపురెడ్డి వెంకటరెడ్డి వెంకటయ్య సురేష్ గౌడ్ నరసింహ చారి సుందర్ రావు గౌరిశెట్టి చంద్రశేఖర్ మిశ్రీలాల్ గోందు కైలా కృష్ణారెడ్డి సల్ల ప్రతాప్ రెడ్డి పూస నర్సిములు,న్యూ భారత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం వర్ధిల్లాలి

-బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీకమిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ



తుర్కయాంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 26 తెలంగాణ పత్రిక )

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఇంజాపూర్ వార్డు అధ్యక్షులు మీసాల రవి కుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్నం రమేష్ మాట్లాడుతూ భారత దేశంలో భారత రాజ్యాంగం అమలులోకి రాకపోయి ఉంటే 90 శాతం జనాభా జీవితాలు దుర్భరంగా ఉండేవి,ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ %ఝ% ప్రపంచ దేశాలన్నిటినీ పరిశీలించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి మనకందించారు సమాజం లోని కుల మతాల – ఆస్తి అంతస్తుల తేడా లేకుండా విలువైన వజ్రం లాంటి ఓటు హక్కు ను అందించారు తద్వారా మన భారత దేశం ప్రజాస్వామ్య దేశం గా వర్ధిల్లుతుంది ఇంకా అధికారానికి దూరంగా ఉన్న సామాన్య తరగతులు ఓటు విలువను,రాజ్యాంగాన్ని అర్థం చేసుకొని అధికారం వైపు పయనించాలని అందుకు బి ఎస్ పి మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు,ఉపాధ్యక్షులు లవంగి రాజు,ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు,కోశాధికారి చెక్క రంజిత్ కుమార్,మల్లెల యాదగిరి,మల్లెల సుదర్శన్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ సమస్య పాలకులు పట్టదా







- సొంత నిధులతో ఎనిమిదో సారి నీరు తొలగించిన.
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 26.

శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్-106లోని పాపిరెడ్డి కాలనీ ప్రాంతంలోని చందనగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటితో పూర్తిగా నిండిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని పాపి రెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జ్ లో మురుగు నీరు తొలగించిన మారబోయిన రవి యాదవ్ .సొంత ఖర్చుతో ఎనిమిదో సారి నీరు తొలగించడం జరిగింది. వర్షాకాలం అయిపోయి కూడా నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కానీ నాయకుడు కానీ ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ కానీ పట్టించుకోని పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జ్ నుండి 40 నుంచి 50 వేల వాహనాలు రోజు ప్రయాణిస్తాయి. చందానగర్ మరియు హుడా కాలనీ వెళ్ళడానికి ఈ అండర్పాస్ ఉపయోగపడుతుందిబీ ప్రత్యామ్నాయ మార్గంగా లింగంపల్లి చుట్టూ తిరిగివెళ్లితే సుమారు 5 కిలోమీటర్ల దూరం అవుతుంది, అండర్పాస్ ఉపయోగిస్తే ఇది కేవలం 2-3 కిలోమీటర్లు పరిధిలో ఉంటుంది. దిశాబద్ధత లేకపోవడంతో లింగంపల్లి అండర్పాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ సంభవించటం, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం అనుభవించటం సాధారణం అయింది.మారబోయిన రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు సంబంధిత జిహెచ్ఎంసి విభాగాలు, స్థానిక కార్పొరేటర్ కానీ నాయకులు కానీ ఈ పరిష్కారాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, మోష తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు







భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్ నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)

76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉదయం ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు కొత్తకొండ గ్రామములోని అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తరతరాలుగా యుగయుగాలుగా ఈ దేశంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల అంటరానితనానికి బానిసత్వానికి గురవుతున్న సందర్భంలో ప్రత్యక్షంగా అనుభవించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉన్నతమైన చదువులను అభ్యసించి ఈ ప్రపంచంలోనే ,ఈ దేశ గొప్ప భారత రాజ్యాంగంగా మనకు అందించి హక్కులను కల్పించినటువంటి మహానుభావుడు తన జీవితకాలం మొత్తం కూడా బడుగు బలహీన నిమ్నవర్గాల కోసం 2సంవత్సరాల 11 నెలలు 18 రోజులు శ్రమించి తను కుటుంబాన్ని భార్య పిల్లలను తను సర్వస్వాన్ని జీవితాన్ని కోల్పోయి మనకు భారత రాజ్యాంగాన్ని అందించినారు. మనిషిని మనిషిగా చూడని రోజుల నుండి మనిషికి విలువనిచ్చే హక్కు వచ్చిందంటే భారత రాజ్యాంగం ద్వారానే ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అదేవిధంగా ఈరోజు దేశం మొత్తంలో ప్రజలను పాలిస్తున్న రాజకీయ పార్టీల విధి విధానాలు భారత రాజ్యాంగం పై ఆధారపడి నడుస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఈ దేశంలో మూడుసార్లు అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తు ఉన్నారు దాన్ని తెలంగాణవాదులు ,ఉద్యమకారులు, మేధావులు గమనించవలసిన బాధ్యత ఉన్నది. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉన్నది, అట్లాంటప్పుడే ముందు తరాల యువతకు భారత రాజ్యాంగమే అవసరమై ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ ,మాడుగుల ఈశ్వరయ్య, మాడుగుల అశోక్, మాడుగుల గోపి, ఎదలాపురం తిరుపతి, రేణిగుంట్ల బిక్షపతి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, కొమురయ్య, పెట్టం కుమారస్వామి,కడారి శ్రీనివాస్, సిద్ధమల్ల వెంకటేష్, గూటం బాబు,సిద్ధమల్ల కృష్ణ, కాదాస్ ప్రవీణ్, కొంకట అరుణ్, ప్రవీణ్, వరికిల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండల నాయకులతో మంత్రి పొంగులేటి సమావేశం

-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అభ్యర్థుల ఎంపికపై విస్తృత చర్చ




(తెలంగాణ పత్రిక నవంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన 40 గ్రామపంచాయతీల కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం, అలాగే అభ్యర్థుల ఎంపిక విషయంలో కీలక సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ మంత్రి విస్తృతంగా సమీక్షించారు.ఈ సందర్భంలో మండలంలోని గ్రామాల రాజకీయ పరిస్థితులు, పార్టీ బలాబలాలు, స్థానిక సమస్యలు, ప్రజాభిప్రాయాలు వంటి అంశాలను మంత్రి ఒక్కొక్కటిగా విచారణ చేసి అభ్యర్థుల ఎంపికలో పార్టీ శ్రేణులు ఏకమై పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్, నాయకుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

కోదాడ : నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )



పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం, సంవిధాన్ దివస్, జాతీయ న్యాయ దినోత్సవం, సందర్భంగా భారతరత్న, భారత రాజ్యాంగ రూపకర్త పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ పాల్గొని మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర శాఖ ఉపాధ్యాయులు కరుణ, రవికుమార్ ,బడుగుల సైదులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థి మహమ్మద్ అమర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,26 (తెలంగాణ పత్రిక):



అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెల్దుర్తి గ్రామానికి చెందిన మహమ్మద్ సురోద్దిన్ రెండవ కుమారుడైన మహమ్మద్ అమర్13 కొద్ది రోజులుగా అనారోగ్య కారణంతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 8 గంటలకు మహమ్మద్ అహ్మద్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు దీంతో గ్రామంలో విషాదం నెలకొంది

# కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న విశ్వాసంతోనే జూబ్లీహిల్స్ విజయం

## నవీన్ యాదవ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

(తెలంగాణ పత్రిక – నవంబర్ 26, ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా హాజరై, నవీన్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన జారె ఆదినారాయణ యాదవ్, "జూబ్లీహిల్స్ ప్రజలు అందించిన ఈ విజయం, కాంగ్రెస్ పార్టీపై వారికి ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేస్తారన్న నమ్మకంతోనే నవీన్ యాదవ్‌కు ఈ విజయం వరించిందన్నారు.నవీన్ యాదవ్ ప్రజలకు చేరువై, అభివృద్ధి పరంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కొత్త దిశగా తీసుకెళ్తారనే విశ్వాసాన్ని ఎమ్మెల్యే జారె వ్యక్తం చేశారు.



# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.26

76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉదయం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తరతరాలుగా యుగయుగాలుగా ఈ దేశంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల అంటరానితనానికి బానిసత్వానికి గురవుతున్న సందర్భంలో ప్రత్యక్షంగా అనుభవించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉన్నతమైన చదువులను అభ్యసించి ఈ ప్రపంచంలోనే ,ఈ దేశ గొప్ప భారత రాజ్యాంగంగా మనకు అందించి హక్కులను కల్పించినటువంటి మహానుభావుడు తన జీవితకాలం మొత్తం కూడా బడుగు బలహీన నిమ్నవర్గాల కోసం 2సంవత్సరాల 11 నెలలు 18 రోజులు శ్రమించి తను కుటుంబాన్ని భార్య పిల్లలను తను సర్వస్వాన్ని జీవితాన్ని కోల్పోయి మనకు భారత రాజ్యాంగాన్ని అందించినారు. మనిషిని మనిషిగా చూడని రోజుల నుండి మనిషికి విలువనిచ్చే హక్కు వచ్చిందంటే భారత రాజ్యాంగం ద్వారానే ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అదేవిధంగా ఈరోజు దేశం మొత్తంలో ప్రజలను పాలిస్తున్న రాజకీయ పార్టీల విధి విధానాలు భారత రాజ్యాంగం పై ఆధారపడి నడుస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఈ దేశంలో మూడుసార్లు అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తు ఉన్నారు దాన్ని తెలంగాణవాదులు ,ఉద్యమకారులు, మేధావులు గమనించవలసిన బాధ్యత ఉన్నది. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉన్నది, అట్లాంటప్పుడే ముందు తరాల యువతకు భారత రాజ్యాంగమే శ్అవసరమై ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల చంద్రమౌళి ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్,కొమ్ముల సంపత్, గడిపే కొమురయ్య, కాదాసు థామస్,రేణికుంట్ల బిక్షపతి,వేముల జగదీష్ ,గూటం రాజు, బెజ్జంకి బాబు, బత్తుల రవీందర్, గడిపే బాలు, వెంకటేష్, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు..

-భారత ప్రజాస్వామ్యానికి ఆత్మ భారత రాజ్యాంగం
-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులర్పించిన
-బీజేపీ హుస్నాబాద్ పట్టణ నాయకులు..

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.26

ఈ రోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేశ ప్రజలకు, హుస్నాబాద్ పట్టణ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం సంవిధాన దివస్ గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యానికి ఆత్మ భారత రాజ్యాంగమని అన్నారు. ముంబైలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం స్మారక చిహ్నం శంకుస్థాపన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2015 అక్టోబర్ 11 న ఈ ప్రకటన చేయగా, నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా భారత ప్రభుత్వం 19 నవంబర్ 2015 న గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది. పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి చదువుకుని భారత రాజ్యాంగాన్ని రూపొందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , వారి ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి బుర్ర రాజు, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ మారుపాక వివేక్, సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బత్తుల కుమారస్వామి, నాయకులు స్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# కూచిపూడి నృత్యంలో మెరిసే తొమ్మిదో తరగతి విద్యార్థి సాయి శ్లోకం

(తెలంగాణ పత్రిక నవంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తొమ్మిదవ తరగతి విద్యార్థి అయినా, నృత్యకళలో తన అద్భుత ప్రతిభతో గురువులకే కాక ప్రేక్షకులందరికీ "శభాష్!" అనిపించుకుంటున్నాడు ఖమ్మం కేంద్రీయ విద్యాలయం విద్యార్థి సముద్రాల సాయి శ్లోకం. కేవలం ఐదేళ్ల వయసులోనే కూచిపూడి నృత్యంపై అభిరుచి పెంచుకున్న శ్లోకం, గురువు కుమారి ఏలూరి మీనా పర్యవేక్షణలో శిక్షణను ప్రారంభించి కళారంగంలో తన ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంటున్నాడు. తల్లిదండ్రులు సముద్రాల రమేశ్, శ్వేత కుమారి వారి నిరంతర ప్రోత్సాహం, నమ్మకం, క్రమశిక్షణఇవే శ్లోకం కళాజీవితానికి బలమైన పునాదిగా నిలిచాయి. కళా రంగంలో శ్లోకం పయనం గురువు ఏలూరి మీనా నిపుణ శిక్షణతో, సాయి శ్లోకం అనేక నృత్య ప్రదర్శనలు, ఉత్సవాలు, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాడు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో తన నృత్య ప్రతిభతో అందరినీ మెప్పించాడు. హైదరాబాద్, ఖమ్మం వంటి ప్రధాన నగరాల్లో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆకట్టుకున్నారు. శ్రీశైలం, భద్రాచలం, అన్నవరం, తిరుపతి బ్రహ్మోత్సవాలు వంటి ప్రముఖ దేవాలయాల్లో జరిగిన ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొని భక్తులను అలరించారు.

బహుమతుల పంట కూచిపూడి నృత్యరంగంలో తన అంకితభావం, కృషితో సాయి శ్లోకం అనేక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకుని ఎదుగుతూ వస్తున్నాడు. వివిధ వేదికల్లో అతని ప్రతిభను గుర్తించినందుకు ఇది నిదర్శనం.






**బహుముఖ ప్రజ్ఞ**

సాయి శ్లోకం కేవలం నాట్యకళకే పరిమితం కాలేదు. అనేక రంగాల్లో కూడా తన ప్రతిభను చాటుకుంటూ బహుముఖ ప్రతిభావంతుడిగా నిలుస్తున్నారు. క్రీడా రంగంలో ప్రత్యేక ప్రావీణ్యం ,గిటార్ వాయించడంలో మంచి నైపుణ్యం, ఈత (స్విమ్మింగ్), స్కేటింగ్‌లో చురుకుదనం, ప్రతిభ చదువులోనూ ముందంజ, ప్రస్తుతం ఖమ్మం కేంద్రీయ విద్యాలయంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఈ యువ ప్రతిభావంతుడు, విద్యలోను, కళాలోను సమానంగా రాణిస్తూ తన తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. భవిష్యత్తు లక్ష్యం ఇలాంటి బహుముఖ ప్రజ్ఞాశాలి, కృషి గల యువ కళాకారుడు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఖమ్మం నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తాడనే నమ్మకం అందరిది.

# దీక్ష దివస్ కార్యక్రమంలో గులాబీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలి

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 26 తెలంగాణ పత్రిక



నవంబర్ 29న దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన, బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి & ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావుకేపీ వివేకానంద్ మర్రి రాజశేఖర్ రెడ్డి బండారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రావు మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మహిళ నాయకురాలు ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నవంబర్ 29న జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమానికి గులాబీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

# నత్తనడకగా సాగుతున్న కొనుగోలు కేంద్రాలు





ఇల్లంతకుంట నవంబర్ 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ నత్తనడకగా సాగుతుండటంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముస్కాన్ పేట గ్రామానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ రైస్ మిల్లులకు అలాట్‌మెంట్‌ను సకాలంలో చేసి, లారీలను పంపించకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోతుందని వారు తెలిపారు.అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కొనుగోలు వేగవంతం చేసి, సెంటర్లలో పేరుకుపోయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.కొన్ని సెంటర్లలో గన్ని సంచుల కొరత తీవ్రంగా ఉందని రైతులు చెప్పారు. గన్ని సంచులు సరిపడా అందుబాటులో ఉంచి, కొనుగోలు సజావుగా కొనసాగేందుకు అధికారులను కోరుతున్నారు.

# 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీసీ నేతల నివాళులు

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 26, తెలంగాణ పత్రిక



హైదరాబాద్ ట్యాంక్‌బండ్ చౌరస్తాలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర నేతలు పొలాస నరేందర్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు రాజ్యాంగం అందించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలను ప్రతి బీసీ బిడ్డ కాపాడాలని పిలుపునిచ్చారు.



**జీవో 46 రద్దు చేయాలంటూ ధర్నా**

పంచాయతీ ఎన్నికలను జీవో 46 ఆధారంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడిన బీసీ సంఘాలు, అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టాయి.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పుడు కేవలం 17% రిజర్వేషన్లకే పరిమితం చేశారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత స్థానిక ఎన్నికల్లో 23% రిజర్వేషన్లు ఉండగా, తాజా నోటిఫికేషన్‌లో మరింత తగ్గించడం బీసీలకు అన్యాయమని వారు పేర్కొన్నారు. జీవో 46ను వెంటనే రద్దు చేసి, రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లు పునర్నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ధర్నాలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు నరేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్



## జిల్లా కబడ్డీలో గాలిపెల్లి బాలికల జట్టు ప్రతిభ

ఇల్లంతకుంట నవంబర్ 26 తెలంగాణ పత్రిక



జిల్లా కబడ్డీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెక్కపల్లిలో నిర్వహించిన సీనియర్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కం సెలెక్షన్స్‌లో ఉమెన్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపెల్లి బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించింది.జట్టు విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు సాన బాబు, ఈ తరం యువజన సంఘం అధ్యక్ష%-%కార్యదర్శులు గోవికారి నరేష్, ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు బాలికలను అభినందించారు.

## ఎమ్మెల్యే మెగారెడ్డి గృహప్రవేశానికి హాజరైన శ్రీహరి రాజు, నీరడి ఆనంద్





శ్రీరంగాపూర్ మండల్ నవంబర్ 26 తెలంగాణ పత్రిక

బుధవారం రోజు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి గృహప్రవేశానికి శ్రీరంగాపూర్ మండల్ కు చెందిన శ్రీరంగాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, కంబల్లాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు నీ రెడీ ఆనంద్ సాగర్ హాజరు కావడం జరిగింది. ఎమ్మెల్యే మెగా రెడ్డి చేసిన గృహప్రవేశం పూజలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి గురువారం డిన్నర్ ఏర్పాటు చేస్తున్నాము. డిన్నర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలని సూచించారు అని వారు తెలిపారు.

## రబింద్ర పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

-విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

ముధోల్:26నవంబర్(తెలంగాణ పత్రిక)




మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ అసవార్ సాయినాథ్, ఉపాధ్యాయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించారన్నారు. దీంతో భారత రాజ్యాంగ దినం (సంవిధాన్ దివాస్) గా జరుపుకుంటారని తెలియజేశారు. రాజ్యాంగంతో భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని రాయటానికి 2సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు పట్టిందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కృషి మరువలేనిదని కొనియాడారు. విద్యార్థులకు రాజ్యాంగ, హక్కులు విధులు గురించి తెలియజేశారుఅనంతరం ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్,ఉపాధ్యాయులు లింగం, మల్లేష్, లావణ్య, ఆనంద్, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు : ఎంపీడీఓ ఉమర్ షరీఫ్

జన్నారం మండల ప్రతినిధి నవంబర్26(తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ తెలిపారు. సోమవారం నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్నదని వెల్లడించారు. ఇందులో భాగంగా మండలంలో 8 క్లస్టర్లను ఏర్పాటు చేసి 8 మంది చొప్పున ఆర్వోలు, ఏఆర్ఓలను నియమించామన్నారు. పోటీ చేయాలనుకునేవారు ఆర్వోలు, ఏఆర్వోలకు దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ సూచించారు.

## టియూడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గం నియామకం

-అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ఎన్నిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల టియూడబ్ల్యూజే ఐజేయు మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎన్నుకున్నారు ఎన్నికల అధికారులుగా టియూడబ్ల్యూజే ఐజేయు లీగల్ సెల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు రేగుల దేవేందర్, సహాయ అధికారిగా గాండ్ల రవీందర్ వ్యవహరించారు. టియూడబ్ల్యూజె ఐజేయు ఎన్నికలలో మండల అధ్యక్షులుగా అబ్దుల్ రహీం ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆసిఫాలీ సాదత్, షేక్ షబ్బీర్, చేపూరి సంతోష్ చారి లు ఎన్నికైనట్లుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రేకుల దేవేందర్, గాండ్ల రవీందర్ ప్రకటించారు మొత్తం 20 ఓట్లకు గాను 19



ఓట్లు పోలయ్యాయి అధ్యక్ష పదవికి నువ్వా నేనా అన్నట్లు ఉత్కంఠగా జరిగిన పోటీలో అబ్దుల్ రహీంకు 10 ప్రత్యర్థి అభ్యర్థి బొంగు మల్లేశం కు 9 ఓట్లు వచ్చాయి 1 ఓటుతో అబ్దుల్ రహీం గెలుపొందారు గెలుపొందిన నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన అబ్దుల్ రహీం మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తోటి పాత్రికేయ మిత్రులకు




అండగా ఉంటానని ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కృషి చేస్తా అని అన్నారు జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ గతంలో పనిచేసిన అధ్యక్షులకు, గౌరవ ఆధ్యక్షులకు, సీనియర్లు పాత్రికేయ మిత్రులను శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాపగారి యాదగిరిగౌడ్, ఎర్ర శ్రీనివాస్, ఉమ్మారెడ్డి శంకర్ రెడ్డి, పెద్దిరాజు, బ్రహ్మచారి, రాజు, నరేష్ చారి, భరత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం

# అంబేద్కర్ వల్ల:పి. ప్రావిణ్య, జిల్లా కలెక్టర్










-సంగారెడ్డి అంబేద్కర్ లా కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

సంగారెడ్డి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

మన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాలలో కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ ను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనది అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ వర్గ మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. మన రాజ్యాంగం పరిధిలోకి ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాన అవకాశాలు, సమాన అధికారాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు. సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభగల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్యలో మేలుకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతో పాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయాన్ని న్యాయపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయ విద్యా డిగ్రీ తో సరి పెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో న్యాయ సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకుని ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు







మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 26:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం అయ్యప్ప స్వాముల మధ్యలో కోలాహలంగా అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు ఇట్టి కళశం పూజ మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అర్చకులు అయ్యప్ప స్వాములు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి వారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఇక్కడి ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పైరు పంటలు సమృద్ధిగా పండలని వారు కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సిరిసిల్ల జిల్లా కేంద్రంలోజరిగే సిఐటియు 4వ,మహాసభల కరపత్రం ఆవిష్కరణ

-నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 26, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం దేశాయ్ పల్లి గ్రామంలో సిఐటియు పక్షాన హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్,మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలు అదేవిధంగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పక్షాన నిలబడి అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29,కార్మిక చట్టాలను, రద్దుచేసే వాటి శ్రమశక్తి పేరును జోడించి,నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. కార్మికులకు పని భద్రత లేకుండా, ప్రమాద బీమాభద్రత లేకుండా, ఆరోగ్య భద్రత లేకుండా, ఇలా అనేక రకాలుగా కార్మికులకు దక్కవలసిన కనీస హక్కులు కూడా లేకుండా ఈరోజు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలు రాస్తున్నాయి. ఇప్పటికైనా కార్మిక వర్గాలు అందరూ మేల్కొని కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే విధంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిస్తూ ఈ నెల 30వ తేదీన జరిగే జిల్లా సిఐటియు నాలుగో మహాసభలకు పెద్ద ఎత్తున అన్ని రంగాల కార్మికులు ఉదయం 10 గంటలకు, జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ప్రదర్శన , ర్యాలీ ప్రారంభమవుతుంది. ఇట్టి కార్యక్రమానికి కార్మికులువచ్చి విజయవంతం చేయాలని జిల్లా సిఐటియుయూనియన్



పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు హమాలీ సంఘం అధ్యక్షులు కుర్మా రవి, కుర్మా రాజేష్, కుర్మా సంజీవ్, కుదుకల గిరిబాబు, బూరుగు పరశురాములు, మల్యాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి తక్షణ ఆర్థిక సాయం

-అయితు రమేష్ బాబు మృతి పట్ల తక్షణ ఆర్థిక సాయం అందించిన వాసవి క్లబ్.

హుజురాబాద్ నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లికి చెందిన అయితు రమేష్ బాబు ( ముల్కనూర్ పాల డీలర్ ) నిన్నటి రోజు స్వర్గస్తులైనారు. ఈ విషయాన్ని వాసవి క్లబ్ జమ్మికుంట వారు మన రీజన్ ఇంచార్జ్ పవిత్రం శ్రీనివాస్, ఇల్లెందుల కిషోర్ కి తెలియపరచడమైనది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ తక్షణ ఆర్థిక సహాయం కింద డి వి 107 ఎ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్. జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు చేతుల మీదుగా 25000. ఇరవై ఐదు వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి వాసవి క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జిల్లా ఆఫీసర్ గంప సురేందర్, వీణవంక జెర్సీ రామిడి శ్రీనివాస్,క్లబ్ సభ్యులు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్, అయితు శ్రీనివాస్, అల్లాడి వీరన్న, కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది... ఆర్థిక సాయం అందజేసిన ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, సెంథిల్ కుమార్ కి వాసవి క్లబ్ జమ్మికుంట తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఎలక్షన్ నోటిఫికేషన్ సందర్భంగా బోధన్ ఎండిఓ ఆఫీసులో

-సర్పంచ్.ఎలక్షన్స్ ఫామ్స్ ను విలేజ్ వైస్ గ సెట్ చేసి తమ సిబ్బందితో పనిలో నిమగ్నమై ఎం. డి. ఓ. కిషోర్ కుమార్

తెలంగాణ తెలుగు దినపత్రిక బోధన్ నవంబర్. 26.



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని సర్పంచ్ ఎలక్షన్స్ నోటిఫికేషన్ సందర్భంగా బోధన్ ఎంపీడీవో ఆఫీస్ లో ప్రభుత్వ అధికారులు తమ సిబ్బందితో విలేజ్ వైస్ గా ఫామ్స్ ను సెట్ చేస్తున్న తమ సిబ్బంది అదే పనిలో నిమగ్నమైన ఎంపీడీవో కిషోర్ కుమార్ ఎంపీ ఓ వేణు ప్రభుత్వ శాఖల వారు రేపటి నుంచి నామినేషన్స్ స్వీకరణ ఉంటుంది కాబట్టి సర్పంచులది ప్రభుత్వ అధికారులు ఎవరి పనులు వారు నిమగ్నమై పనిచేస్తున్నారు

## జన్నారంలో రాజకీయ ఫ్లెక్సీల తొలగింపు

జన్నారం మండల ప్రతినిధి నవంబర్26(తెలంగాణ పత్రిక)



జన్నారం మండల కేంద్రంలోని వివిధ చౌరస్తాలలో ఉన్న రాజకీయ ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం జన్నారంలోని అంగడీ బజార్, బస్టాండ్ ఏరియా, ధర్మారం చౌరస్తా ప్రాంతాలలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను పంచాయతీ ఈవో రాహుల్ ఆధ్వర్యంలో సిబ్బంది, కార్మికులు తొలగించారు.

## ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

చిట్యాల, నవంబర్ 26( తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్ లు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం సమానత్వం వంటి విలువలకు పెద్దపీట వేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చరిత్రను భారత రాజ్యాంగాన్ని చదవాలని, ఆ మహనీయుడు ఆశయాలను భావజాలను ముందుకు తీసుకెళ్తూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగొమ్ముల రాజేందర్, ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, దాసారపు నరేష్, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్ ,గడ్డం సదానందం, ఏకు కిషన్, పర్లపెల్లి కుమార్, రమేష్, రాజమౌళి, ప్రసాద్ ,వేల్పుల రాజ్ కుమార్, సాంబయ్య, షీలపాక ప్రణీత్ ,పుల్ల సమ్మయ్య, కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్లలో ఘనంగా టీఆర్పీ కార్యాలయం ప్రారంభం

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 26, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో స్థాపితమైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) కార్యాలయం నేడు ఘనంగా ప్రారంభమైంది. జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, గ్రామాల స్థాయి నాయకులు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు, ముంపు ప్రభావిత గ్రామాల నుంచి వచ్చిన బాధితులు టీఆర్పీలో చేరారు. కొత్తగా చేరిన వారికి టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు బుర్ర మల్లేశం గౌడ్ పార్టీ కండువా కప్పి సభ్యత్వాన్ని అందిస్తూ హృదయపూర్వక స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన మల్లేశం గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని విస్తరించడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్పీ అభ్యర్థులను నిలబెట్టడం తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. తీన్మార్ మల్లన్న చేపడుతున్న ప్రజా యాత్రలు, బీసీ–ఎస్సీ–ఎస్టీలతో పాటు మైనార్టీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా సపోస్ క్రిస్మస్

-రోగులకు పండ్లు, దుప్పట్ల పంపిణీ

ముధోల్:26నవంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సపోస్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నా రు. బుధవారం ఆసుపత్రిలోరోగులకు సపోస్ క్రిస్మస్ ను పురస్కరించుకొని ఫాస్టర్ రాములు,ఆస్పత్రి వైద్యులు సాయి సువర్ధన్, మల్లికార్జున్ లు దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ... క్రైస్తవులకు క్రిస్మస్ మాసం ప్రారంభం కావడంతో వచ్చేనెల 25వ తేదీ వరకు సపోస్ క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు

## బోయ అంజయ్య కుటుంబానికి అండగా ఉంటాం

-బీఆర్ఎస్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్

-చెక్కలోనిగూడ గ్రామంలో విద్యుత్ ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 26, తెలంగాణ పత్రిక



కొందుర్గు మండలకేంద్రంలోని చెక్కలోనిగూడలో బోయ అంజయ్య నివాసంలో విద్యుత్ ప్రమాదం జరిగి ఆర్థికంగా నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. బుధవారం ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించిన అనంతరం ప్రమాదం జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రూ. 10 వేలు అందజేసినట్లు పేర్కొన్నారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి విజయ్ కుమార్ పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట, నవంబర్ 26 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నవంబర్ 26వ తేదీని పురస్కరించుకుని విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కృష్ణకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు, ప్రజాస్వామ్య మూల్యాల ప్రాధాన్యతపై విద్యార్థులకు ఉపన్యాసం అందించారు. రాజ్యాంగంలోని మూలాధికారాలు, విధులు, సమానత్వం, స్వాతంత్ర్యం, న్యాయం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు రాజ్యాంగ అంశాలపై ప్రసంగాలు, వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు నిర్వహించగా, అందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, రాజ్యాంగం దేశానికి దిక్సూచిలాంటిది. ప్రజాస్వామ్య భావజాలం, పౌర బాధ్యతల పట్ల చైతన్యం పెంపొందించడం మా విద్యాసంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్, బాలకృష్ణ, ఏబీన్, ఘని, రాజేందర్, మహేందర్ తదితరులతో పాటు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి అంబేద్కర్ స్టడీ సర్కిల్లో భారత రాజ్యాంగ దినోత్సవం




సంగారెడ్డి నవంబర్ 26 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని అంబేద్కర్ భవన్లో ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగినది. తాసిల్దార్ జయరామ్ నాయక్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ రామారావు. బీరయ్య యాదవ్, దుర్గాప్రసాద్, కొండాపురం జగన్ వివిధ సంఘాల నేతలు నాయకులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా భవిష్యత్తు తరాలకు వ్యవసాయాన్ని ప్రశ్నార్థకం చేసే అనేక నష్టాలు

-వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,26 (తెలంగాణ పత్రిక):



వరి కొయ్యలు కాల్చి వేయడం వల్ల భూసారం దెబ్బ తినడమే కాకుండా భవిష్యత్ తరాలకు వ్యవసాయాన్ని ప్రశ్నార్ధకం చేసే అనేక నష్టాలు పొంచి ఉన్నాయని వెల్దుర్తి వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. మండల కేంద్రంలోని పలు వ్యవసాయ పొలాల వద్ద రైతులకు వరి కొయ్యలు కాల్చడం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. వరి కోయలు కాల్ చేయడం వల్ల భూసారం దెబ్బతింటుందని, సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు నశించిపోతాయని తెలిపారు. వరి కోయలు కలియ దున్నడం వల్ల పంట పోషకాలు పెరుగుతాయని అధిక దిగుబడి వస్తుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మజీద్ అలీ, సాయికిరణ్, ఉత్తం, చంద్ర వేణి మరియు రైతులు పాల్గొన్నారు

## దండివారం పోటెత్తిన భక్తజనం స్వామివారికి బోనాలు సమర్పణ

గొల్లపల్లి నవంబర్ 26 తెలంగాణ పత్రిక





గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు స్వామివారి బుధవారం దండివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్త జనం పోటెత్తింది భక్తులు స్వామివారిని దర్శించుకుని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతీ ఏటా నిర్వహించే జాతర ఉత్సవాలకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏడువారాలపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం అందులో భాగంగా అందులో భాగంగా ఈ ఏడు సైతం జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు కావలసిన అన్ని వసతులను కల్పించారు జాతర ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చారు. బెల్లంతో వండిన బోనం ,నూనె పోయకుండా కూరగాయలతో వండిన శాఖాహారంతో వండినా బోనాలను భక్తులు నెత్తిన ఎత్తుకొని మెడలో బంతి పూలదండ వేసుకుని ఒగ్గు పూజారుల డమరుకనాథాల నడుమ భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు . శివసత్తుల పూనకాలు భక్తుల మల్లన్న నామస్మరణలతో ఆలయ పరిసర ప్రదేశాలు మారుమోగాయి .తమ ఇష్టదైవానికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలోని స్వామి వారిని దర్శించుకుని పసుపు ,బెల్లం ,బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకోగా ఆలయ పూజారులు కొండూరి రాజేందర్ శర్మ ,కొండూరి రఘునందన్ శర్మ వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడిలోని స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి ఆలయం ఎదుట పెద్ద ఎత్తున బారులు తీరాలు .కొంతమంది భక్తులు తమ చిన్నారులకు పుట్టి వెంట్రుకలు తీయించడం మరికొందరు భక్తులు తమ నిలువెత్తు నల్ల బంగారం (బెల్లం) తులాభారం వేయించి మొక్కులు తీర్చుకున్నారు మరికొందరు భక్తులు తమ కుల దైవానికి ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో పట్నాలు వేయించి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి, పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు జాతరలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా, గొల్లపల్లి ఎస్ఐ ,కృష్ణ సాగర్ రెడ్డి, ధర్మపురి ఎస్ఐ మహేష్ ,బుగ్గారం ఎస్ఐ,సతీష్, వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్ పోలీసు బందో బస్తు నిర్వహించారు భక్తుల సౌకర్యర్థం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో నిర్వహించారు స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు వాలంటీర్లు గా భక్తులకు ఉచిత సేవలను అందించారు , వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ ఫౌండర్ కొండూరి శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో విక్రం, ఆలయ కమిటి, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది , భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

-మొదటి పేజీ తరువాయి: ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు.గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది. ప్రస్తుతం 92!! మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

-మొదటి పేజీ తరువాయి: అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు. ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం

-మొదటి పేజీ తరువాయి: హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం జరిగింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. కారు శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తుంగా ప్రమాదం జరిగింది. శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుపై కారు దగ్ధమైన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకొచ్చాయి. డ్రైవర్ హీటర్ ఆన్ చేసుకుని పడుకోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. హీటర్ ఎక్కువసేపు ఆన్‌లో ఉండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని డ్రైవర్ నిద్రలేచి డోర్లు ఓపెన్ చేసేందుకు ప్రయత్నించినా అవి తెరుచుకోకపోవడంతో సజీవదహనం అయ్యాడని చెబుతున్నారు పోలీసులు. శామీర్‌పేట నుంచి కీసర వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. మంటల్లో సజీవ దహనమైన డ్రైవర్ హనుమకొండ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు.

# సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం

సంగారెడ్డి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రఘునందన్ రావు పోలీస్ అధికారతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని ఆయన సూచించారు. మన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాల లో కంటి సర్వోన్నతమైందని ఆయన తెలిపారు అందరికీ సమాన హక్కుల తో పాటు అందరూ భారత రాజ్యాంగం పట్ల కట్టుబడి ఉండాలని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ అబద్దాల హామీపై కరపత్రాల విడుదల

-మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 26



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ అబద్ధాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు అంటూ బండి సంజయ్ పంపించిన కరపత్రాలను ప్రజలకు ఇచ్చి వాటిని వివరిస్తూ వారి దగ్గర నుండి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోక్కు దేవేందర్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షుడు నర్సింలు నాయకులు నాగరాజుగౌడ్ డాక్టర్ సత్యనారాయణ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రమేష్ శంకర్ నవీన్ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ రాజు ఎల్లం రవీందర్ నాయక్ ఆంజనేయులు రాజేష్ చారి సంతోష్ చారి స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు

## జన్నారంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

జన్నారం మండల ప్రతినిధి నవంబర్26(తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్నారంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచిగా అవకాశం ఇవ్వండి అరూరు గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.

- బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బోగారం ధర్మయ్య.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 26.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు బోగారం ధర్మయ్య మాట్లాడుతూ సర్పంచిగా అవకాశము ఇచ్చి గెలిపిస్తే ఆరూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తనకు మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని కోరినారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం పది సంవత్సరాలు కృషి చేసినానని, అధిష్టానం అవకాశం ఇస్తే సర్పంచ్ గా పోటీ చేస్తానని, నేను ఇప్పటివరకు ఏ పదవి ఆశించలేదని, గ్రామంలో ఉన్న ప్రజలందరితో కలిసిమెలిసి కలుపుకపోయే గుణము ఉన్నాదని, అధిష్టానం కాదంటే ఇండిపెండెంట్ గా కూడా సర్పంచిగాపోటీ చేస్తానని మాట్లాడినారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మశాలి సంఘం నుండి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులైన సంగీతం శ్రీనివాస్‌కు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల పట్టణంలో జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శ్రీ సంగీతం శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల బాలయ్య పద్మశాలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం తరపున నాయకులు సంగీతం శ్రీనివాస్‌కి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో చేనేత అభివృద్ధి, పద్మశాలి ఆర్టిజన్ల సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా ముందుకు సాగుతామని నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి దిడ్డి రాజు పద్మశాలి ,ఉపాధ్యక్షులు కొండ ప్రతాప్ , పోతు అంజనేయులు , కార్యదర్శి నాగుల విష్ణు ప్రసాద్ తోపాటు సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ సంవిధాన్ దినోత్సవం

- నిర్వహించిన బిజెపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో, రాజ్యాంగ సంవిధాన్ దినోత్సవం ( రాజ్యాంగాన్ని అమలుపరచిన రోజుని ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని భావితరాలకు తెలియజేస్తూ వారికి నివ్వాలు అర్పిస్తూ రాజ్యాంగ స్ఫూర్తి కి భారతీయ పౌరులందరూ లోబడి పని చేయాలని ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఘనంగా నివాళులర్పించి,రాజ్యాంగ విలువలను దాని అమలు ఎలా జరగాలి అన్న విషయాలను వివరించడం జరిగింది. ముఖ్యంగా ప్రపంచ దేశాలు అన్ని భారతదేశం వైపు చూస్తున్నయీ అంటే ఇక్కడ అమలుపరుస్తున్న రాజ్యాంగ వ్యవస్థను చూసి అని ఈ సందర్భంగా అన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, జిల్లా నాయకులు ఎమూరి శివ,నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు, జిల్లా నాయకులు జల్లారపు శ్రీనివాస్,చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుంపుల మహేష్, లక్ష్మీదేవి పల్లి మండలం ప్రధాన కార్యదర్శి నవీన్,గొడుగు శ్రీధర్, మహిళా నాయకులు కవిత, స్వప్న, బడే రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు కాదు అసెంబ్లీ ఎన్నికల్లో ముందు ప్రజలకు ఇచ్చినహామీల సంగతేమయింది

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి,భూపతి శ్రీనివాసరావు

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )



18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 ఎక్కడ, గర్భిణీ స్త్రీల కోసం పెట్టిన న్యూట్రిషన్ కిట్ ఎక్కడ , ఆడపిల్ల పుడితే 13 వేలు,మగ పిల్లవాడు పుడితే 12 వేలు ఎక్కడ, పసిబిడ్డల బాగోగు కోసం ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్లు ఎక్కడ, వితంతు మహిళలకు 4000 ఎక్కడ, కల్యాణ లక్ష్మి లో తులం బంగారం ఏమయ్యింది, విద్యార్థినులకు స్కూటీ లు ఎక్కడ, పండుగలకు ఇచ్చే చీరలు ఇప్పుడు ఓట్ల కోసమా, రాష్ట్రంలో ప్రతి మహిళకు కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చే అన్ని సంక్షేమ పథకాలను బొంద పెట్టిన కాంగ్రెస్ ఓట్ల కోసం కొత్త డ్రామా ప్రభుత్వం పై ధ్వజమెత్తిన బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు భూపతి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చే అన్ని సంక్షేమ పథకాల ను రద్దుచేసి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సరికి మహిళల ఓట్ల కోసం రేవంతన్న కానుక అని చెప్పి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలను ఇప్పుడు ఇచ్చి ఓట్ల రాజకీయం చేస్తుంది

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# బీసీలకు చట్టపరంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

-నాంపల్లి లోని గాంధీ భవన్ ను ముట్టడించిన బీసీ జేఏసీ నాయకులు

-జీవో 46 రద్దు చేయాలి, సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలి.......

-బీసీ జేఏసీ కన్వీనర్ లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 26:(తెలంగాణ పత్రిక):-

సర్పంచ్ ఎన్నికల కోసం తీసుకువచ్చిన జీవో 46ను రద్దు చేసి బీసీలకు చట్టపరంగా స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ అధ్వర్యంలో గాంధీ భవన్ ను ముట్టడించినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలిచ్చి ఈ రోజు 18శాతం రిజర్వేషన్లు కూడా లేకుండానే బీసీ లకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో తెచ్చారని ఇది బీసీలను రాజకీయంగా అణచివేయడమేనని అన్నారు. వెంటనే సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఎవరి జనాభా ఎంతో వారి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఇప్పుడు ఎలాంటి ప్రయత్నాలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు పోవడం దుర్మార్గమన్నారు. బీసీ రిజర్వేషన్లపై సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలనీ,ఈ పార్లమెంట్ సమావేశాల లోనే బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై పోరాడానికి కార్యాచరణ ప్రకటించాలని లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్,



గణేష్ చారి, కనకాల శ్యాం, కుర్మా ఈడిగ శ్రీనివాస్, వరికుప్పల మధు, ఇంద్రం రజక నరసింహ నాయక్, మనీ మంజరి, బండి గారి రాజు, చందు గౌడ్, గౌతమి, తారాకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ట్రూ కాలర్‌తో పనిలేదు..!

-కొత్త నంబర్ నుంచి కాల్ వస్తే.. ఆధార్‌లో ఉండే పేరే డిస్‌ప్లే...!

తెలంగాణ పత్రిక బ్యూరో, (తెలంగాణ పత్రిక)

మీ మొబైల్ కు కొత్త నంబర్ నుంచి కాల్ వచ్చినప్పుడు ఆటోమేటిక్‌గా ఆ నంబర్ ఎవరి పేరు మీద ఉందో ఆ పేరు డిస్‌ప్లేపై కనిపించగానే కంగారు పడకండి.భారత ప్రభుత్వం మన సేఫ్టీ కోసమే కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో ఉంది.అందులో భాగంగా కొన్ని సర్కిల్స్‌లో ఈ కొత్త ఫీచర్‌ను టెస్ట్ చేస్తున్నారు.మీ మొబైల్ కు కొత్త నంబర్ ఎవరిదో అని తెలుసుకోవడానికి చాలా మంది ట్రూకాలర్ యాప్ వాడుతుంటారు.అయితే ఆ యాప్‌లో ఎవరైనా ఏ నేమ్ అయినా సేవ్ చేసుకోవచ్చు. వాళ్లు ఎలా సేవ్ చేసుకుంటే అలా వస్తుంది.కానీ, కేంద్ర ప్రభుత్వం తీసుకొరానున్న సీఎన్ఏపీ (కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్) కాలర్ ఆధార్‌తో లింక్ అయిన పేరును చూపిస్తుంది. కేంద్ర ప్రభుత్వం గత నెలలో సి ఎన్ ఎ పి పోర్టల్‌ను ఆమోదించింది. టెలికాం ఆపరేటర్లు ఇప్పుడు ఎంపిక చేసిన సర్కిల్‌లలో ఈ సర్వీస్‌ను టెస్ట్ చేస్తున్నారు. ఇది ఎలా పనిచేస్తుందంటే, సిమ్ కొన్న సమయంలో ఏ ఆధార్ అయితే ఇచ్చి ఉంటారు.అందులో ఉండే పేరు కాల్ వచ్చే ముందు డిస్‌ప్లే అవుతుంది.ఒక వేళ మీ మొబైల్‌లో ఆ నంబర్ సేవ్ అయి ఉన్నా కూడా మొదట ఆధార్‌లో ఉన్న పేరు వచ్చి,ఆ తర్వాత మీరు సేవ్ చేసుకున్న పేరు వస్తుంది.ఈ ఫీచర్‌ను ముఖ్యంగా స్పామ్,మోసం,వ్యాపార కాల్‌ల విషయంలో థర్డ్-పార్టీ యాప్‌లపై ఆధారపడకుండా తెలియని కాలర్‌లను వినియోగదారులు వెంటనే




గుర్తించేందుకు తీసుకొచ్చారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లోనే ఈ ఫీచర్ అందుబాటులో ఉంది. టెస్ట్ స్టేజ్‌లో ఉండటం వల్ల కొన్ని సర్కిల్స్‌లోనే అందుబాటులో ఉంచారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఈ ఫీచర్ అందుబాటులోకి రానుంది.

# హార్టికల్చర్ లో డాక్టరేట్ పొందిన ఊరటి మహేష్

- అతిచిన్న వయస్సులో పీహెచ్ డీ పొందిన డాక్టర్ మహేష్.
- వెంకటాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం
- సంతోషం వ్యక్తపరిచిన తల్లిదండ్రులు.

నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 26 తెలంగాణ పత్రిక

ఉద్యానవన రంగంలో విశేష ప్రతిభ కనబరచి అతిచిన్న వయసులో డాక్టరేట్ పట్టా సాధించి అందరిమన్ననలు పొందాడు వరంగల్ జిల్లా నర్సం పేట నియోజకవర్గ దుగ్గొండి మండలం వెంకటా పురం గ్రామవాసి. వివరాల్లోకి వెళితే దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన, మహమ్మదపురం వ్యవసాయ సహకార సొసైటి చైర్మన్ ఊరటి సునీత మైపాల్ రెడ్డిల కుమారుడు డాక్టర్ ఊరటీ మహేష్ ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబం కావడంతో వారికష్టంతో చదువుపై మక్కువ పెంచుకున్నాడు.చిన్ననాటి నుండే ఉన్నత చదువుల వైపుకు అడుగువేసి వ్యవసాయ ఉద్యానవన రంగం నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశాడు. అనంతరం పిహెచ్ డి చేసేందుకు గాను మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించిన యువ విద్యావేత్త పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టానందుకున్నాడు.ఈ యువ విద్యావేత్త 27 ఏళ్లకే డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ నుండి హార్టికల్చర్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్డి)లో పట్టా పొందేందుకు గాను పరిశోధన మార్గదర్శకులు డాక్టర్ కె.ఎం.



యువరాజ్ ఆధ్వర్యంలో స్వాలో రూట్ (డికాల్పిస్ హామిల్టోనీ) పరిశోధన అంశంతో జన్యు వైవిధ్యం విలువ పెంపుపై అధ్యయనాలు పూర్తి చేశాడు. ఈ యువ విద్యావేత్త. 2016-2020 విద్యా సంవత్సరం లో కొండాలక్ష్మణ బాపూజీ తెలంగాణ రాష్ట్ర హార్టి కల్చరల్ యూనివర్సిటీలో బి.ఎస్.సి హార్టికల్చర్‌లో తన ప్రతిభతో 7.98 ఓ.జీ.పి.ఏ సాధించాడు. అనంతరం 2020-2022కాలంలో కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.సి హార్టికల్చర్ పూర్తి చేసి ఓ జీ పి ఏ 8.95 సాధించాడు. 2022-2025 లో డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీలో పీహెచ్.డి పూర్తి చేసి ఓజీపిఏ 9.37 సాధించాడు. తన పరిశోధనలో స్వాలో రూట్ ఒక ఔషధ మొక్కగా ఉండడంతో జన్యు వైవిధ్యం, విలువ పెంపు అవకాశాలను లోతుగా అధ్యయనం చేసి శభాష్ అనిపించాడు. ఈ పరిశోధన ఉద్యాన ఉత్పత్తుల వినియోగం మార్కెట్ విలువ పెంపులో కొత్త మార్గాల ను చూపనుందని విశ్వవిద్యాలయ అధ్యాపకులు మహేష్ ప్రతిభకు మంత్రముగ్ధులయ్యారు. విద్యాభ్యాసం చేస్తూనే డాక్టర్ మహేష్ విద్యా ప్రయాణంలో దేశీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పేపర్లను ప్రజెంట్ చేసి అనేక అవార్డులను సొంతం చేసుకున్నాడు. పరిశోధన మరియు శాస్త్రీయ ప్రజెంటేషన్లలో తమ ప్రతిభను నిరూపించాడు. అచ్చిన వయసులోనే డాక్టర్ సాధించడంతో దుగ్గొండి మండల వివిధ శాఖల అధికారులు మండల ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు వర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని డాక్టర్ ఊరటీ మహేష్ ప్రస్తుత యువతకు సందేశం పంపారు. భవిష్యత్తులో పరిశోధన, బోధన,మరియు ఉద్యాన రంగ అభివృద్ధిలో సేవలను కొనసాగించాలనే ఆలోచనతో మహేష్ ముందుకెళ్తానన్నారు. చిత్తశుద్ధి, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

డాక్టరేట్ పొందడం గర్వంగా ఉన్నది..తల్లిదండ్రులు.

వ్యవసాయ కుటుంబంలో పుట్టిన మా కుమారుడు డాక్టర్ మహేష్ తన కష్టాన్ని చూస్తూ ఉన్నత చదువులు చదివి నేడు ఉద్యానవన రంగంలో డాక్టరేట్ పొందడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఊరటి సునీత మైపాల్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి డాక్టర్ ఎన్.వంశీ రెడ్డి

కూకట్‌పల్లి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)

వివేకానందనగర్ 122 డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద మెయిన్ రోడ్డులో గత పది రోజులుగా మంచినీరు లీకేజీ సమస్యను డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఫిర్యాదు ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా బుధవారం హెచ్ఎండబ్ల్యుఎస్ సిబ్బంది లీకేజీ సమస్యను పరిష్కరించారు. తమ విజ్ఞప్తిని ఆలకించి వెంటనే సమస్యను పరిష్కరించిన జీఎం హరీష్, డీజీఎం శివ, ఇతర సిబ్బందికి ఈ సందర్భంగా డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ డాక్టర్ వంశీరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డాక్టర్ వంశీరెడ్డి మాట్లాడుతూ, డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 122 డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రేపన్ రాజు,



పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ ఆచరిద్దాం

ముధోల్: 26నవంబర్(తెలంగాణ పత్రిక)



భారత రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ గౌరవిస్తూ ఆచరిద్దామని ముధోల్ ఎంపీడీవో లవకుమార్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగ (సంవిధాన్) దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయ సిబ్బందితో కలిసి రాజ్యాంగ ఆచరణానికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారత రాజ్యంగాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శివకుమార్, ఏపీవో శిరీష, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అయ్యప్ప స్వామి, పాలవంచ మండల కేంద్రంలోని, అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని దీక్ష తీసుకుంటే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు 41 రోజుల దీక్ష చేపట్టి,ఇరుముడి కట్టుకొని,శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వెళుతున్న దీక్షపరులను,కొత్వాల, అభినందించారు.శనివారం పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలోలి కొత్వాల, సతీమణి విమలాదేవి, దంపతులు పూజలు చేశారు. శబరిమలై వెళుతున్న భక్తులకు వీడ్కోలు తెలిపారు ఈ సందర్భంగా,కొత్వాల,మాట్లాడుతూ నిత్యం భగవత్ నామస్మరణ చేస్తే భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాల్వ భాస్కరరావు స్వామి,కనగల రాంబాబు, మిరియాల కమలాకర్ స్వామి, మల్లెల నాగేందర్ స్వామి,వనమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 26:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి ఐడిపిఎల్, వైఎంఎస్ కాలనీలోని నవజ్యోతి హైస్కూల్ 40సంవత్సరాల రియూనియన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నవజ్యోతి హైస్కూల్ 40 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమందిని ఉత్తములుగా తయారు చేసిందని కొనియాడారు. భావితరాల భవిష్యత్తు నాలుగు గోడల మధ్య భద్రపరిచి ఉందని కాబట్టి విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ ఓ రమేష్ , ఎంఈవో జెమినీ , సిఐ గడ్డం మల్లేశ్, డైరెక్టర్ ఇందిరా , కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ, అరువ శంకరయ్య గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో



శివంపేట/తెలంగాణ పత్రిక 26

శివంపేట మండలం శివయ్య గూడెం లచ్చిరెడ్డిగూడెం తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదపట్ల మాధవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా, సుధీర్ రెడ్డి వేణు రెడ్డి వారాల గణేష్ కాముని శీను శంకర్ నర్సింగ్ మల్లేష్ యాదవ్ కాముని శీను రాకేష్ కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం విజయవంతం.



ఏటూరునాగారం(ములుగు)నవంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా 23వ సారి ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరానికి వివిధ మండలాల నుండి గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు కంటి పరీక్షలు చేయగా 36 మందికి కంటి లోపాన్ని గుర్తించి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ జంపన్నని నిండు మనసుతో ఆశీర్వదించారు. అదేవిధంగా భూక్య జంపన్న మాట్లాడుతూ నేను పుట్టిన నా ములుగు గడ్డకు సేవ చేసే భాగ్యం నాకు కలిగినందుకు నేను సంతోషిస్తున్నాను అని అన్నారు. అలాగే నేను ప్రతి పేదవాడికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఏ సమస్య వచ్చినా నా వంతు సహకారాన్ని అందిస్తానని, అలాగే మరికొన్ని ఉచిత వైద్య శిబిరాలు ప్రతి గ్రామ గ్రామాలలో నిర్వహిస్తానని అన్నారు.. అదేవిధంగా నిరుద్యోగులకు అతి త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు మొగిలిచర్ల సైదులు



(తెలంగాణ పత్రిక నవంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రముఖ నాయకుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కుని నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు మొగిలిచర్ల సైదులు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రసాద్ రెడ్డి సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న అభిరుచి, నాయకత్వ లక్షణాలను ప్రశంసించారు. ప్రసాద్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తారని అభిలాషిస్తూ ఆయన్ను దీర్ఘాయుష్మంతుని గా కోరుకున్నారు.

# మోడీ నియంత పాలనలో కార్మిక, కర్షకుల పై మూడు వ్యవసాయక నల్ల చట్టాలు నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

– ఐ. ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని, స్థానిక బస్టాండ్ సెంటర్ నందు, అమరవీరుల స్థూపం వద్ద, రైల్వే స్టేషన్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ,ప్రదర్శన, నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దగ్ధం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ఐఎఫ్టి యు జిల్లా అధ్యక్షులు ఎల్ రవి అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ ప్రసంగిస్తూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉప సంహరించుకోవాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం రాష్ట్రాలకు అందలేదని తెలిపారు. పంటకు కనీస మద్దతు ధర ప్రకటించ పోవడంతో రైతంగం తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాష్ట్రంలోని ప్రధానమైన వరి, పత్తి ,జొన్న మొక్కజొన్న, టమోటా ,మిరప పండించిన పంటలు అధిక వర్షాల వల్ల పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. తక్షణ సహాయం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం వలన రాష్ట్రంలోని రైతాంగం అప్పుల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు లేబర్ కోడులుగా విభజించడం వలన కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం పెంచి 12 గంటలు చేయడం వలన కార్మికుల పై తీవ్ర ఒత్తిడి పెరుగు తుందని వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి కల్పన సరైన స్పష్టత ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు తలవంచడం సరైనది కాదని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీ కరణ చేస్తూ, కార్పొరేట్ల సేవలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను, ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి నాయకులు, బాబు, మల్లికార్జున, నరసింహులు, రాముడు, ఎల్లప్ప, జయరాజ్, నాగార్జున, మరెప్ప,ఎస్.రాజు, ఎసన్న, గిరిలింగన్న, రాజు, వీరంజినేయులు, సంజన్న, వెంకటేష్, బాబు, ఉరుకుంద గౌడ్, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని

– ప్రజల హక్కులను రక్షిస్తూ, చట్టాన్ని సమానంగా అమలు చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని పెంచాలని సిబ్బందికి సూచించారు

– మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు

వెల్దుర్తి మండల ప్రతినిధి, నవంబర్, 26 (తెలంగాణ పత్రిక):





ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు, ఐపీఎస్ భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ అపార కృషిని స్మరించుకుంటూ, కార్య క్రమంలో భాగంగా ఎస్పీ రాజ్యాంగ పీఠికను సిబ్బందితో కలసి పఠనం చేశారు.భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని, అందులో ప్రతిబింబించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ప్రతి పౌరుడు, ముఖ్యంగా పోలీసు సిబ్బంది నిబద్ధంగా పాటించాల్సి నవని తెలిపారు. ప్రజల హక్కులను రక్షిస్తూ, చట్టాన్ని సమానంగా అమలు చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మరింతపెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, శైలేందర్, రామకృష్ణ, ఏఓ మణి, ఎస్ఐలు మరియు సిబ్బంది ప్రముఖంగా పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిద్దాం

– జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 26



ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలంది ంచాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందు పరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాంగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి ఐపిఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు ఆర్ఎస్ఐలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నెహ్రూ ఆలోచనా విధానమే దేశాభివృద్ధికి మూలం డా ముప్వా రామారావు






– ప్రతి విద్యార్థి చేతుల్లో రాజ్యాంగం ఉండాలి డా.రాజు

– నెహ్రూ లౌకిక విధానం ఆదర్శప్రాయం కస్తూరి ప్రభాకర్.

మిర్యాలగూడ ప్రతినిధి నవంబర్ 26:(తెలంగాణ పత్రిక):-

నెహ్రూ ఆలోచన విధానమే దేశానికి మార్గదర్శమని ఈ దేశంలో డ్యాముల నిర్మించడం దగ్గర నుండి ఐఐటి స్థాపించడం వరకు నెహ్రూ విధానాలు ఎంతో మంచి ఫలితాలను సాధించగలి గాయని ఎంతో దూరదర్శతో నెహ్రూ విదేశాంగ విధానాన్ని రూపొం దించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ ముప్వ రామారావు అన్నారు. 14నవంబర్ నెహ్రూ జయంతి నుండి 1949 నవంబర్ 26న రాజ్యాంగ ఆమోదించిన దినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన నెహ్రూ ఆలోచన విధానం శాస్త్రీయ దృక్పథం అనే అంశం మీద పాఠశాల విద్యార్థుల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాజ్యాంగ దినోత్సవం స్ఫూర్తిలో గ్రంథాలయ రీడర్స్‌కు నిర్వహిం చిన రాజ్యాంగ అమలు తీరు , ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం మీద పెట్టిన వ్యాసరచన వకృత పోటీల బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ముప్వ రామరావు మాట్లాడుతూ నాటి దేశ చరిత్రను క్షుణ్ణంగా విద్యార్థులు చదవాలని రానురాను చరిత్ర వక్రీకరణ కు గురవుతుందని, నెహ్రూ ఆలోచన విధానం గురించి విద్యార్థులు తెలుసు కోవాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక వేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్క విద్యార్థి క్షుణ్ణంగా చదవాలని రాజ్యాంగాన్ని అవపాసన పట్టినప్పుడే హక్కులు విధులు బాధ్యతలు తెలుసుకుంటామని భారత రాజ్యాంగం ఎదుర్కొం టున్న సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. మరో గ్రంథాల ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా శాస్త్రీయ ధోరణిలో ఆలోచించి భవిష్యత్‌కు బాటలు వేయాలని అన్నారు. వ్యాసరచన పోటీలలో గెలు పొందిన విద్యార్థులు కన్సోలేషన్ విభాగంలో వరుస గా సాయి రక్షిత ఆఫీసా శివాని అఖిల, మొదటి బహుమతి దేహశ్రీ రెండవ బహుమతులు మహేందర్ చంద్రిక మూడో బహుమతి ఆయేషా సిద్ధికి స్పందన జయదీప్, ఉపన్యాస పోటీలలో తేజస్విని అభిలాష్ రెడ్డి, శివాని, తదితర పాఠశాల చెందిన విద్యార్థులు గెలుచుకున్నారు. గ్రంథాలయ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలు పొందిన వారికి డాక్టర్ రాజు, చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు జే కొండల్ రెడ్డి, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు ఉదయ కిరణ్మయి, సుధాకర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిపిఓ శ్రీధర్, ఎంపిడిఓలు, ఎంపిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం 10.30గంటలలోపు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామ పంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఎన్నికల నియమ, నిబంధనల పై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాలని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడల పై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాల పై, నియమావళి ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ వెంకటేష్, డీ.పీ.ఓ శ్రీధర్, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు డివిజన్‌లో శరవేగంగా అభివృద్ధి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**– గోకుల్ నగర్, భారతి నగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక





పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన పటాన్చెరు మరియు రామచంద్రాపురం డివిజన్లలో పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి రెండు కీలకమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ కాలనీలో రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, నాయకులు వెంకటేష్, మల్లేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. తరువాత భారతి నగర్ డివిజన్ పరిధిలో ఎల్ఐజి బస్టాప్ వద్ద రూ.98 లక్షల 50 వేల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో రహ దారులు, మురికినీటి కాలువలు, కమ్యూనిటీ హాళ్లు, పార్కుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయి స్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

**– ఖమ్మం జిల్లా మాల మహానాడు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పానెం జోషి నియామకం**

(తెలంగాణ పత్రిక నవంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా ఖమ్మం జిల్లా మాల మహానాడు కార్యాలయంలో అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించి రాజ్యాంగ దినోత్సవం ఆవిర్భావ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మాల మహానాడు విస్తృతంగా ప్రచారం చేయటం కోసం నియోజకవర్గాల వారీగా కమిటీలు వేయడం జరిగింది ఈ రోజు సత్తుపల్లి నియోజకవర్గ మాల మహానాడు ఇన్చార్జిగా పానెం జోషిని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముడిసు జాకబ్ ప్రతాప్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి నియోజకవర్గంలో మాల మహానాడు ను విస్తృత పరిచేందుకు మండల గ్రామీణ ప్రాంతాల్లో మాల మహానాడు ప్రచారం చేయడం కోసం కమిటీలు వేయడం జరిగింది. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఏకపక్షంగా చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేసిన తెలంగాణ ప్రభుత్వాన్ని ఖండిస్తూ మాలలకు విద్యా, ఉపాధి, ఉద్యోగ రాజకీయ రంగాలలో మాలలకు తీవ్రంగా న్యాయం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఖండిస్తూ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాల మహానాడు పనిచేస్తుందని తెలంగాణ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తొగరు భాస్కర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ కరాటే వేణు, సత్తుపల్లి నియోజకవర్గ మాల మహానాడు ఇంచార్జ్ పానెం జోషి, మేకల రవి, తురక సురేష్, కొదమగుండ్ల మధు, ఇనుకొండ సందీప్, ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులు పాల్గొని రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**– బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 26:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గండిమైసమ్మ తెలంగాణ భవన్ లో ఈనెల 29 వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ విజయవంతం చేయాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కోరారు. అనంతరం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షత తొలగాలంటే కేవలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధనకై బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29, నవంబర్ 2009 రోజు “దీక్షా దివాస్” అని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న “దీక్షా దివాస్” ప్రాముఖ్యతను నాయకులు, కార్యకర్తలు నేటి తరానికి తెలియజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎవరి బిక్షనో కాదని, అమరవీరుల త్యాగం, కేసీఆర్ మొక్కవోని దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జీహెచ్ఎంసీకి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,వార్డు సభ్యులు గెలవడం ఖాయం



జన్నారం మండల ప్రతినిధి నవంబర్26(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాలలో కాంగ్రెస్ మద్దతు దారులు గెలవడం ఖాయమని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం జన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెల్లి కాంగ్రెస్ మద్దతు దారులను గెలిపించే విధంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే సమానత్వం సాధ్యం



లక్షెట్టిపేట, నవంబర్ 26,తెలంగాణ పత్రిక:

భారత రాజ్యాంగంతోనే సమానత్వం సాధ్యమని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దిలీప్ అన్నారు. బుధవారం పాత కొమ్ముగూడెంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల అభ్యున్నతికే రాజ్యాంగం పని చేస్తుందని, రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. రాజ్యాంగం ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమౌతుందన్నారు. రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందడంతో అందరికీ సమాన హక్కులు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సృజన్, ప్రసాద్, ప్రశాంత్, పౌలు, సత్తయ్య, బి. ప్రసాద్, రాజయ్య, వెంకటేష్,అరుణ్,ప్రవీణ్, సోనూ,అనిల్ అంబేద్కర్ అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## గొల్లెగూడెంలో అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి






సదాశివపేట, నవంబర్ 26,(తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండల పరిధిలోని గొల్లెగూడెం గ్రామంలో బుధవారం సాయంత్రం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాటికశాల జోగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ నిర్మించాలనే ఆలోచన చాలా మంచిదని అమ్మ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం పేదవారిని ఆదుకోవడం, చదువుకోవాలని ఉన్నా కూడా వారి ఆర్థిక పరిస్థితుల వల్ల చదువుకోలేని వారికి ఫౌండేషన్ ద్వారా వారిని ఉన్నత స్థాయి చదువులను చదివిపించడమే వారి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాటికశాల జోగయ్యను నిర్మల జగ్గారెడ్డి ప్రశంసించడం జరిగింది.అనంతరం జోగయ్య మాట్లాడుతూ గ్రామంలో జన్మించిన ప్రతి ఆడశిశువుకు బాలింతలకు కిట్‌తో పాటు రూ.3,000 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యార్థి,విద్యార్థినుల కోసం సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అమ్మ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామ అభివృద్ధి, మహిళా–శిశు సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో అమ్మ ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని జోగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 26

కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ కల్లూరు రమేష్ యాదవ్ కాంగ్రెస్‌పార్టీలో వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం చేరడం జరిగింది ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరడం బిఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బల అయింది రమేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలకి అభివృద్ధి పథంలో నడుస్తుంది కాబట్టి ఆకర్షితుడై పార్టీలో చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు

## బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచెయ్యి

– బీసీ లకు అన్యాయం జరిగితే సహించేది లేదు బీజేపీ రాష్ట్ర నాయకులు

డాక్టర్ శీలం పాపారవు

(తెలంగాణ పత్రిక నవంబర్ 27 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : తెలంగాణ లో రానున్న స్థాన క సంస్థల ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ విధానం లోపభూయిష్ట గా ఉందని దుయ్యబట్టరు . తెలంగాణా లో 50శాతం కి పైగా జనాభా ఉన్న బీసీ లకు కేవలం 17 శాతం రిజర్వేషన్ కేటాయించరన్ని ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అసలుకే మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఒక్క సర్పంచ్ స్థానానికి కూడా బీసీ కేటాయించకపోవడం , రాష్ట్రం లోని కొన్ని మండలాలో సర్పంచ్ స్థానాలలో ప్రాతినిధ్యం బీసీ లకు లేకపోవడం ఇదెక్కడి రిజర్వేషన్ విధానం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు . ఇది ఇలానే కొనసాగితే రాష్ట్రంలో బీసీ లు మీకు తగిన బుద్ధి చెబుతారాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

## భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాద రాజ్యాన్ని అమలు చేయడమే బిజెపి లక్ష్యం

– భారత రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం

– కల్లెపల్లి అశోక్ కేవీపీస్ జిల్లా కార్యదర్శి



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రములో అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రియాంబుల్ పఠనం చేయించడం జరిగింది. రాజ్యాంగ పీఠికను కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లిశ్రవణ్ చదివి పఠానం చెప్పించడం జరిగింది.నవంబర్ 26, 1949 భారతదేశ భారత రాజ్యాంగం ఆవిష్కరించుకోవడం జరిగింది. భారత రాజ్యాంగం సర్వసత్తా సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక రాజకీయ, న్యాయాన్ని ఆలోచన స్వేచ్ఛ, భావ ప్రకటన, ఎవ్వరి విశ్వాస నమ్మకం ఆరాధనలో స్వతంత్రాన్ని హోదాల్లో అవకాశాలలోనూ సమానత్వాన్ని వ్యక్తి గౌరవాన్ని జాతి ఐక్యతను, సమగ్రతను సౌభ్రాతృత్వాన్ని తేడా వివక్ష లేకుండా మనకు మనమే అందరము రాజ్యాంగం సమర్పించుకోవడం జరిగింది ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ మాట్లాడుతూ బీజేపీ పాలిత ప్రాంతాలలో ఇప్పటికే దళితుల పైన అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితి ఉన్నది బిజెపి ఎంపీలు బహిరంగంగానే రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటన చేస్తున్న సందర్భం ఉంది కాబట్టి దేశ ప్రజలందరూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం 400 మను ధర్మశాస్త్రం అమలు జరిగితే. ప్రజలందరూ అన్ని రకాల వివక్షలకు దాడులకు దౌర్జన్యాలకు అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. భారత రాజ్యాంగం భారత ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులు తొలగించ బడతాయి బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఉన్న 29 లేబర్ చట్టాలను తొలగించి 4 కోడ్సను తెచ్చారు.. రోజుకు8 గంటలు పని దినానికి బదులు 12 గంటల పని దినా న్ని పెంచారు. అందుకే బీజేపీని మనువాదాన్ని మట్టు పెడదాం రాజ్యాంగాని కాపాడుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు సెపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్, ఇమ్రాన్, శ్రీనివాస్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో 76వ రాజ్యాంగ దినోత్సవం

– జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 26



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసెల చంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ ఈరోజు భారతదేశానికి అత్యంత ప్రాముఖ్యమైన రోజు నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపు కుంటారు రాజ్యాంగం అంటే రాజ్యాంగం అనేది దేశాన్ని నడిపించే పెద్ద చట్టపత్రం ఇందులో పౌరుల హక్కులు ప్రభుత్వం ఎలా పనిచేయాలి న్యాయవ్యవస్థ స్వేచ్ఛలు సమానత్వం వంటి అన్ని విషయాలు వ్రాయబడ్డాయి భారత రాజ్యాంగని ఎవరు రూపొంది ంచారు రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ అందుకే ఆయనను ఫాదర్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ అని పిలుస్తారు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించారు 1950 జనవరి 20 అన్న అమలులోకి వచ్చింది అందుకే నవంబర్ 26న రాజ్యాంగ దినంగా జరుపుకుంటారు భారత రాజ్యాంగ ప్రత్యేకతలు ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం సెక్యులర్ సోషలిస్ట్ డెమోక్రటిక్ రిపబ్లిక్ అందరికీ సమాన హక్కులు మౌలిక హక్కులు సామాజిక న్యాయం షెడ్యూల్ కులాల కోసం రాజ్యాంగం చేసిన గొప్ప సేవలు రాజ్యాంగం షెడ్యూల్ క్యాస్టులకు ప్రత్యేక రక్షణ ఇచ్చింది అశ్రూస్వతనిషేధం సమానత్వ హక్కు ఎడ్యుకేషన్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రక్షణ చట్టం రాజకీయాల్లో ఎస్సీలకు రిజర్వేషన్ రాజ్యాంగ జరుపుకుంటారు మనకు లభిస్తున్న అక్కులు గుర్తు చేసుకోవడానికి డెమోక్రసీ విలువలను కాపాడు కోవడానికి అంబేద్కర్ యొక్క సంఘర్షణలు స్మరించు కొనడానికి సామాజిక న్యాయం సమానత్వం కోసం కట్టుబడి ఉండటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని అన్ని కోర్టులలో అంబేద్కర్ చిత్రపటాలు పెట్టాలని జాతీయ మాలలోకి వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ బాలల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ ఎగదండి స్వామి దోసల ఉపేందర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య మండల అధ్యక్షులు లక్కం బాబు రెడ్డి మల్ల రాజనర్స్ టేకుమల్ల ప్రవీణ్ శని గారపు నరేష్ దోసల రామచంద్రం లక్కం నాంపల్లి తోడేటి చంద్రయ్య దోసల శంకర్ టేకుమల్ల రమేష్ కొత్త రామచంద్రం బరిగెల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

– 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తింపు పటిష్ట బందోబస్తు.ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 26



గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాల యాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొదటి విడుత లో కోరుట్ల నియోజక వర్గంలోని 4 మండలాలు, మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 మండలాలు,144 గ్రామాలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14న ఎన్నికల నిర్వహణ.మూడవ విడుత లో ధర్మపురి మండలంలో, ఫేజ్-3 లో 119 గ్రామం లోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 3 నుండి 4 గ్రామ పంచాయతీలను కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు.మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం,ఒక ఏ.ఈ.ఓ,ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు.ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియో గించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎంసిఎంసి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహిం చుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం,స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు,మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.బ్యాలెట్ బాక్సు లు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి సుడిగాలి పర్యటన

(తెలంగాణ పత్రిక నవంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలతో పాటు, పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కోటి రూపాయల అభివృద్ధికి అంకురార్పణ ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో రూ.కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. వివాహ వేడుకలకు హాజరు మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మధిర పట్టణంలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె వివాహాని కి, ఖమ్మం నగరంలోని పుట్టకోటలో ఇరకబోయిన ముక్కంటి కుమారుని వివాహానికి, అలాగే చర్చి కాంపౌండ్, శ్రీరామ్ హిల్స్ ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలో పాపిట్ల శ్రీను కుమారుని, చెన్నబోయిన శ్రీను కుమార్తెల వివాహాలకు హాజర య్యారు. కూసుమంచి మండలంలో కొత్తపల్లి మల్లయ్య, గోపె పెద్ద వెంకన్న కుమారుల, రాము కుమార్తె వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు కుటుంబాలకు సానుభూతి మధిర మండలం దిడుగుపాడు గ్రామంలో ఇటీవల మరణించిన యన్నం కోటేశ్వరరావు తండ్రి కుటుం బాన్ని, వైరా పట్టణ కేంద్రంలో చనిపోయిన చింత నిప్పు సుధాకర్ కుటుంబాన్ని, అలాగే పోలా శ్రీను అమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. డీసీసీ అధ్యక్షురాలికి అభినందన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమి తులైన తోట దేవి ప్రసన్న కూసుమంచిలో మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను అభినందించారు.

## బీసీల ఐక్యతతో మారనున్న రాజకీయం టిఆర్ పీ జిల్లా నాయకులు గైని సాయి మోహన్

ముధోల్: 26 నవంబర్ (తెలంగాణ పత్రిక)



బీసీల సమిష్టి ఐక్యతతో తెలంగాణ రాజకీయ దిశ మారనున్నట్లు తెలంగాణ రాజ్యాధికారి పార్టీ (టిఆర్ పీ) గైని సాయి మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రవర్ణాలలో ఉన్న దోపిడి దారులకు చైతన్యమైన బీసీ బిడ్డలకు జరుగుతున్న మహా యుద్ధం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీలకు అన్యాయం ఆర్థిక మానసత్వం, సామాజిక న్యాయం జరగలేదని విమర్శించారు. ఆర్థిక వనరులపై అగ్రవర్ణాలకు చెందిన కుటుంబాలకే పరిమితమైందని ఆరోపించారు. బీసీలకు సంక్షేమ పథకాలు లేక శతమాతమవుతున్నారని పేర్కొన్నారు. జనాభాలో సగానికి పైగా బీసీల కు ఉన్న ప్రధాన పార్టీల లో టికెట్లు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల ఐక్యతతోనే సామాజిక న్యాయం జరుగుతుందని బీసీ యువత, మేధావులు రాజకీయ పరంగా పలు డిమాండ్లతో బలంగా ఉన్నారన్నారు. బిసి ఐక్యత అనే సిద్ధాంతం తో బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు రాథోడ్ తారాచంద్, ప్రవీణ్, గణేష్, నరేష్ తోపాటు నాయకులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో సాగి చెరువు బఫర్ జోన్ పై 'ఇంకోర్' సంస్థ అక్రమ నిర్మాణాలు

- ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ దుస్సాహసం - కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 26 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని తీరహదారి పక్కన ఉన్న ముఖ్యమైన సాగి చెరువు బఫర్ జోన్‌ను ఇంకోర్ సంస్థ అక్రమంగా ఆక్రమించి బహుళ అంతస్తుల భారీ ప్రాజెక్ట్ ఇంకోర్ లేక్ సిటీ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్లు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిహెచ్ఎంసి ఇరిగేషన్ శాఖ ఈ ఈ మల్లేష్, జె ఈ గులాం, స్థానిక తహసీల్దార్ రంగ రావులకు ఫిర్యాదు సమర్పిస్తూ వినతిపత్రం అందజేశారు. ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్యం పై మండిపాటు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, "ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజా సంపదను కాపాడాల్సిన బాధ్యతను నిర్వర్తించకపోవడంతోనే ఇలాంటి దుష్ప్రవర్తనలు పెరిగిపోయాయి. చెరువు బఫర్ జోన్‌లపై యదేచ్ఛగా ఆక్రమణలు జరిగి, భారీ నిర్మాణాలు సాగుతున్నా వారు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు" అని మండిపడ్డారు. "అక్రమాలు ఆగే వరకు పోరాటం కొనసాగుతుంది" కార్పొరేటర్ స్పష్టం చేస్తూ, "ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించే కబ్జాదారులపై చర్యలు తీసుకునేంత వరకూ మా పోరాటం ఆగదు. అవసరమైతే మరింత ముందుకు వెళ్లి బాధ్యత ఉన్న ప్రతి అధికారిని నిలదీస్తాం" అని హెచ్చరించారు. హైడ్రా అధికారులకు ఫోన్ స్పందించిన ఇన్చార్జ్ ప్రెస్ మీట్ జరుగుతున్న సమయంలోనే కార్పొరేటర్ హైడ్రా ఇన్చార్జ్ బాలకృష్ణకు ఫోన్ ద్వారా బఫర్ జోన్ ఆక్రమణ వివరాలు తెలియజేశారు. దీని పై స్పందించిన బాలకృష్ణ, పటాన్చెరు వచ్చి అక్రమ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బఫర్ జోన్ బౌండరీలు నిర్ణయించే వరకు నిర్మాణాలు ఆపాలని డిమాండ్ సాగి చెరువు బఫర్ జోన్‌కు సంబంధించిన ఖచ్చితమైన బౌండరీలు గుర్తించి ప్రకటించే వరకు నిర్మాణ కార్యకలాపాలన్నింటినీ నిలిపివేయాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. "ఇలా పునరావృతం కాకుండా ఇరిగేషన్ శాఖ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి" ప్రస్తుతం అధికారులు "నిమ్మకు నీరెత్తినట్టు" వ్యవహరించడం వల్ల ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయని, కట్టడాల పై సమయానుకూలంగా పర్యవేక్షణ చేసి ఉంటే ఇవి చోటుచేసుకునేవి కాదని కార్పొరేటర్ విమర్శించారు.

# కొత్తగూడ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో వసతుల కటకటా

- క్రీడా పాఠశాలలో వసతులు కరువు-ఆగ్రహం వ్యక్తం చేసిన తుడుం దెబ్బ నాయకులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో ఉన్న మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" నాయకులు సందర్శించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం 240 మంది విద్యార్థులు ఈ స్కూల్ లో చదువుతున్నారు. స్పోర్ట్స్ స్కూల్ అంటే ముఖ్యంగా ఉండవలసింది మంచి రన్నింగ్ ట్రాక్, గ్రౌండ్ ఇక్కడ ఉన్న ట్రాక్ అధ్వనంగా ఉండడమే కాకుండా, ట్రాక్ మొత్తం రౌతులు బయటికి వచ్చి గుంతలు పడి, ట్రాక్ పక్కన ఉన్న కాలువ నీళ్లు ట్రాక్ పై వచ్చి బురద అవుతుంది. గడ్డి మొలిసి ఇబ్బంది కరంగా మారింది. విద్యార్థులకు సరైన టాయిలెట్స్, ఫాన్స్, కరెంట్ సమస్యలతో స్నానం చేయడానికి సరైన నీటి వసతి లేక పడుతున్నారు. గ్రౌండ్ లో పిచ్చి మొక్కలు పెరిగి అధ్వనంగా ఉన్నపటికీ, గ్రౌండ్ లో ఉన్న స్టేజ్ దిమ్మలు పగిలి రాడ్స్ మొత్తం కూడా విరిగి కింద పడ్డాయి. ఇంత అధ్వానంగా ఉన్న కూడా, అధికారులు పట్టించుకోకుండం లేదని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ గ్రామీణక్రీడలు అయిన అర్చరి, వాలీ బాల్, ఖో-ఖో గేమ్స్ ని మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో ఏర్పాటుచేసి కోచ్లను నియమించాలని డిమాండ్ చేశారు. డిడి, ఐటీడీఏ పిఓ, జిల్లా కలెక్టర్, స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్కలు తక్షణమే స్పందించి, కొత్తగూడ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ బాయ్స్ నందు సింతటిక్ ట్రాక్, గ్రౌండ్ చుట్టూ పెన్సింగ్, నూతన స్టేజ్ ఏర్పాటు చేయాలనీ, ఇప్పుడు ఉన్న టాయిలెట్స్ ని రిపేర్ చేసి మరికొన్ని టాయిలెట్స్ ని ఏర్పాటు చేయాలి. వసతి గృహంలో నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కోసం అదనంగా రెండు బోర్లు ఏర్పాటు చేసి ఫాన్స్, కరెంటు సమస్యలు వేంటేనే పరిష్కరించి, విద్యార్థుల బంగారు భవిషత్తు కు బాసటగా నిలవాలని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ని అభివృద్ధి చేసి ట్రైబల్ స్టేట్ మీట్ గేమ్స్ జరిగేలా అధికారులు దృష్టి పెట్టాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో "తుడుం దెబ్బ" నాయకులు పూనెం సందీప్, కుంజ నర్సింగ రావు, ఈసం వెంకన్న, ఇర్ప రవి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ దినోత్సవంను పురస్కరించుకొని, ఈ రోజు సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది

- ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి శ్రీమతి జి. భవాని చంద్ర గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు

సంగారెడ్డి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



కార్యక్రమంలో భాగంగా, శ్రీమతి జి. భవాని చంద్ర గారు స్వయంగా 'సంవిధాన ప్రతిజ్ఞ' ను చదివి, అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ విలువలు, న్యాయసేవ, సమాన న్యాయం వంటి అంశాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆమె ప్రత్యేకంగా వివరించారు. తదుపరి ఆమె మాట్లాడుతూ, నేషనల్ లా డే మన రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవడానికి, ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడానికి ఎంతో ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. న్యాయ సేవా సంస్థలు, లోక్ అదాలతలు, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు ప్రజలకు వేగవంతమైన మరియు అందుబాటు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ న్యాయమూర్తులు: శ్రీమతి కె. జయంతిగారు, శ్రీ డాక్టర్ పి. పి. కృష్ణ అర్జున్ గారు, శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి గారు, శ్రీమతి శ్రీలేఖ గారు, శ్రీ డి. వి. ఆర్. తేజో కార్తిక్ గారు, శ్రీమతి బి. సౌజన్య గారు, శ్రీమతి ఆర్. అనిత గారు, శ్రీమతి దుర్గా రాణి గారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# బికేఆర్ ఫౌండేషన్ సేవలకు ప్రజల నుంచి ప్రశంసలు

- కుత్బుల్లాపూర్‌లో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరవ ఉచిత వైద్య శిబిరం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 26:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 వ డివిజన్ న్యూ శివాలయ నగర్‌లో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణలో తోడ్పడటమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ "నియోజకవర్గంలో ఆర్థికంగా బలహీన వర్గాలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. బికేఆర్ ఫౌండేషన్ శిబిరాలకు ప్రజల నుండి లభిస్తున్న విశేష స్పందన మా సేవలను మరింత విస్తరించేలా ప్రేరణనిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు మా ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది" అని తెలిపారు. ఈ శిబిరంలో సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని స్థానికులకు ఉచితంగా వైద్య సేవలు, ఉచిత పరీక్షలు అందించారన్నారు. శిబిరం నిర్వహణలో సహకరించిన సీఎంఆర్ హాస్పిటల్ వైద్యులకు కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 129వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పరుష శైలం యాదవ్, నరసింహారెడ్డి, ఏఆర్ సాదు యాదవ్, గజ జగన్ ముదిరాజ్, రచ్చ నాయక్, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో చైన్ స్నాకింగ్ దొంగ అరెస్ట్ పేకాటలో అప్పులు చేసి అప్పులు తీర్చేందుకు దొంగతనాలు

- దొంగ దగ్గర నుండి మూడు తులాల బంగారం రికవరీ

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 26:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బైక్ పై తిరుగుతూ మహిళల మెడలో బంగారు గొలుసును లాక్కెళ్ళిన చైన్ స్నాకింగ్ దొంగ ను మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మిర్యాలగూడ డి.ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణానికి చెందిన మందడి వినోదు తాగుడు పేకాట ఆడుతూ జల్సాల కలవాటు పడి అప్పులు చేశారు అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి పెరగడంతో అప్పులు తీర్చేందుకు దొంగతనలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు. ఈనెల 14న మిర్యాలగూడ బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ ను బైక్ పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసులు లాక్కొని వెళ్ళాడు దొంగిలించిన బంగారాన్ని హుజూర్నగర్ కు చెందిన తన స్నేహితురాలు షేక్ జాన్మీకి ఇవ్వగా ఆమె శ్రీరామ్ ఫైనాన్స్ లో తాకట్టుపెట్టి రెండు లక్షల 30 వేల లోను తీసుకువచ్చింది ఆ సొమ్ముతో 80వెలు అప్పులు తీర్చి మిగతావి పేకాటలో నష్టపోయిన వారికి ఇచ్చారు. అయితే మళ్లీ దొంగతనం చేసేందుకు బుధవారం మిర్యాలగూడకు వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండు దగ్గర నిలిపి విచారించగా పారిపోయేందుకు ప్రయత్నించాడు అతన్ని అదుపులో తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వినోద్ వద్ద నుంచి మూడు తులాల రెండు గ్రాముల బంగారం సెల్ ఫోన్, బైక్ స్వాదినం చేసుకున్న పోలీసులు అతని స్నేహితురాలు జన్మి ని అదుపులో తీసుకొని కోర్టుకు తీసుకెళ్లి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. కేసు చేదనలో ప్రతిభ చాటిన సీఐ సోమ నరసయ్య, ఎస్సై రాంబాబు, ఏఎస్ఐ చంద్రయ్య, స్వర్ణ, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణ, లను డీఎస్పీ అభినందించారు.

# అత్యాధునిక పరికరాలతో చిన్నారులకు సేవలు , డాక్టర్ వీరేష్

- చిన్న పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన వైద్య బృందం

ఇల్లంతకుంట నవంబర్ 26 తెలంగాణ పత్రిక:



అత్యాధునక వైద్య పరికరాలతో చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించనున్నట్లు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎ. వీరేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ జగన్ మోహన్ రావు హాస్పిటల్‌లో చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రిని నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరేష్, మాట్లాడితూ అప్పుడే పుట్టిన శిశువుల నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలకు అత్యాధునిక సదుపాయాలతో చికిత్స అందిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టీ కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆనందరెడ్డి, గొడుగు నర్సయ్య, ఒగ్గు రమేష్, గజ్జెల రాజశేఖర్ గౌడ్, చల్ల నారాయణ, అంతగిరి వినయ్ కుమార్, బాల్ రాజ్, సాధుల్, కార్తీక్, బాబు సింగ్, కీసరి సుజాత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరిస్తా



రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ కాళి ప్రసాద్

ఆత్మకూర్ : నవంబరు 26, (తెలంగాణ పత్రిక):

ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పరకాల బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలోని శ్రీ మడేలయ్య సీతాలదేవి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ పరకాల కంటెస్టడ్ ఎమ్మెల్యే డా.కాళిప్రసాద్ రావు . ఈ సందర్భంగా కాళిప్రసాద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అనంతరం కులస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పు గళ్ళ శ్రీకాంత్ రెడ్డి మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ అల్లి మహేందర్ , రజక సంఘం పెద్దలు అశోక్ వీరన్న రాంబాబు మరియు రజక సంఘం కులస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాష తెలుగు పైన విద్యార్థులు ప్రావిణ్యత్య చాటాలి

- మండల విద్యాధికారి రాజగంగారెడ్డి



భిక్కనూరు, నవంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు సబ్జెక్టు పైన పాఠశాల సముదాయ సమావేశం ఈరోజు నిర్వహించారు, ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష ఉపాధ్యాయులు పాఠశాల గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకునేటట్లు చర్యలు తీసుకోవాలని, పుస్తకాల ద్వారా విషయ పరిజ్ఞానం, అవగాహన విద్యార్థులలో రీడింగ్ అభ్యాసం మెరుగవుతుందని సూచించారు, మాతృభాషలో విద్యార్థులు అనర్గళంగా చదవడం దోషాలు లేకుండా రాయగలగడం అనే విషయాలపై ఉపాధ్యాయులు ఎక్కువ దృష్టి సారించాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో సి ఆర్ పి, సత్యనారాయణ, భిక్కనూరు, బిబిపేట్ , దోమకొండ, మండలాలకు సంబంధించిన 40 మంది తెలుగు భాష ఉపాధ్యాయులుప పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## భిక్కనూర్ మండలంలో 9 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు

**- నేటి నుండి నుంచి నామినేషన్లు స్వీకరణ**



భిక్కనూరు, నవంబర్ 26, (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలో స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థి ఫోటో, కుల ధ్రువీకరణ, నో డ్యూస్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ నంబర్ జత చేయాలి, ఆపిడవిట్ లో అభ్యర్థి, ఇద్దరు సాక్షుల సంతకం ఉండాలి, (ఎస్సీ, ఎస్టి ,బిసి,)లకు ? 1000/- రూ,లు. జనరల్ కు ? 2000/రూ,లు, చెల్లించాలి. ఎక్స్పెండచర్ డిక్లరేషన్ సమర్పించాలి, ఈ గ్రామాలలో, 1) భిక్కనూరు, 2) బస్వాపూర్, 3) జంగంపల్లి) 4) కచాపూర్ 5) పెద్ద మల్లారెడ్డి 6) తిప్పాపూర్ 7) రామేశ్వర్ పల్లి 8) భగీరథపల్లి ,9) మల్లుపల్లి గ్రామాలలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో, రాజ్ కిరణ్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## మా ఊరు మహాలక్ష్మి సుకన్య యోజన పథకం.



అనంతగిరి బీ నవంబర్ 26 (తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో నూతన సంవత్సరం కానుకగా 2025 గ్రామంలో ఆడపిల్ల పుడితే ఎంతో కొంత నగదును ఆడపిల్ల తల్లిదండ్రుల తల్లి పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్ ఓపెన్ చేసి సుకన్య యోజన పథకం కింద ఫిక్స్ డిపాజిట్ చేస్తున్నారు. ఆ గ్రామస్తులు దీనిలో భాగంగా బుధవారం మూడవ బేబీ గా వద్దేబోయిన శ్రీ ఆయన్షిక తల్లిదండ్రులు గోపి ( లేటు ) - లక్ష్మి ప్రసన్న కు అనంతగిరి అంగన్వాడి సూపర్వైజర్ రజిని 89,450/- రూపాయలు పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామంలో ఆడపిల్లగా పుట్టటం అదృష్టంగా భావించవచ్చు అలాగే ఆడపిల్లకు మంచి భవిష్యత్తును అందజేయాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందించారు.తండ్రి లేని ఈ చిరంజీవి కు వాలంటీర్లు గ్రామస్తులు పెద్ద మొత్తం లో కానుకలు అందించడం సర్వత్రా అభినందనలు వెల్లువిరుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మా ఊరు మహాలక్ష్మి వాలంటీర్లు, మరియు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదర్ సాయి పేట సర్పంచ్ బరిలో గూగులోత్ శౌరీ భాయ్

**- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశి స్తే కట్టుబడి పని చేస్తానని వెల్లడి.....**

(తెలంగాణ పత్రిక నవంబర్ 26 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ పదవీ బరిలో గుగులోత్ శౌరి బాయ్ పోటీకి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పార్టీ నియమని బద్ధతలను కట్టుబడి పని చేస్తానని గ్రామ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా గ్రామంలో ఎస్ టి సామాజిక వర్గం నుండి బలమైన కార్యకర్తగా ఉండి సుపరిచితురాలైన నాయకురాలుగా ఆమెకు మంచి పేరుంది. అన్ని వర్గాల మద్దతు బలంగా లభించగా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ బలమైన నాయకురాలు గా గుర్తిస్తున్నారని గ్రామంలోని కార్యకర్తల మద్దతు పూర్తిగా లభిస్తుందని. సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకురాలుగా గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గూగులోత్ శౌరీ బాయ్ ని సర్పంచ్ బరిలో తాను సైతం అంటూముందడుగు వేస్తున్నారు. గతంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో శౌరిబాయి కుటుంబం చురుగ్గా పాల్గొన్న విషయం స్థానికులు గుర్తు చేసుకున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పార్టీ పునరుద్ధరణ లక్ష్యంగా స్థిరంగా పనిచేసిన అనుభవం ఉన్న కార్యకర్తగా గుర్తింపు ఉన్నదని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా సర్పంచ్ బరిలో నిలుస్తానని ఆమె తెలిపినారు. పార్టీ నిర్ణయాల కనుకూలంగా పనిచేసే తీరుతానని మీడియా ముఖంగా తెలియజేసినారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం బీఎస్పీ ముందుంటుంది: కురిమెల్ల శంకర్

**- జీవో 46 ఉపసంహరించి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం బీసీ సంఘాల జేఏసీ నిరసన**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 26:( తెలంగాణ పత్రిక)




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీయో 46 ను వెంటనే రద్దు చేసి, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద నిరసన నిర్వహించారు. ఈ నిరసనలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరఫున ప్రధాన ఆకర్షణగా పాల్గొన్న కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురిమెల్ల శంకర్ బీసీల హక్కుల కోసం గట్టిగా స్వరం వినిపించారు. "బీసీల జనాభాకు సరిపడ న్యాయం చేయేది బీఎస్పీ మాత్రమే" ు కురిమెల్ల శంకర్ కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు అందించడంలో బీఎస్పీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. "ఈ దేశంలో రాజ్యాంగాన్ని నిజమైన అర్థంలో రక్షించే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ. బీసీలు, దళితులు, మాదిగలు, పేద వర్గాల అభివృద్ధి కోసం పోరాడేది బీఎస్పీ తప్ప మరే పార్టీ కాదు" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభా 50%కు పైగా ఉన్నా 17% రిజర్వేషన్ కేటాయించడం తీవ్ర అన్యాయమని ఆయన మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్లను తగ్గిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనుక అగ్రవర్ణ శక్తుల ఒత్తిళ్లు ఉన్నాయని విమర్శించారు. "బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం" ు శంకర్ ఆయన మాట్లాడుతూ, జీవో 46 ను రద్దు చేయాలి, 42 శాతం రిజర్వేషన్‌ను వాగ్దానం చేసినట్లుగానే అమలు చేయాలి,
బీసీల రాజకీయ శక్తిని బలపరచడానికి బీఎస్పీ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు సిద్ధమవుతోందని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ రాబోయే ఎన్నికల్లో 119 సీట్లలో 60 సీట్లు బీసీలకు ప్రాధాన్యతగా కేటాయించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఇతరుల స్పందనలు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కొదుమూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ కవడగాని శ్రీనివాస్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు రాంబాబు, జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్ మాట్లాడి బీసీల రిజర్వేషన్ తగ్గింపును తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కావట్టి సమ్మయ్య, మాదా శ్రీరాములు, కాసోజు రామాచారి, గుమ్మలాపురం సత్యనారాయణ, బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నరు

# రెండు జిల్లాల్లోనే నోటిఫికేషన్లు - మిగతా జిల్లాల్లో బ్యాన్ ఎందుకు?

**- పిల్లల రక్షణ వ్యవస్థలు పరిపాలనలో అగమ్యగోచరంగా మారిన పరిస్థితి**

**- రెండు జిల్లాల్లోనే నోటిఫికేషన్లు - మిగతా జిల్లాల్లో బ్యాన్ ఎందుకు?**

తెలంగాణ పత్రిక హైదరాబాద్ నవంబర్ 26




తెలంగాణ రాష్ట్రంలోని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలో అనాథ మరియు నిరాధార పిల్లల రక్షణకు సంబంధించిన వ్యవస్థలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని జిల్లాల నుండి వచ్చిన నివేదికలు వెల్లడిస్తున్నాయి. నియామకాలు లేకపోవడం,జీతాలు ఆగిపోవడం, కమిటీల గడువు ముగిసినా వ్యవస్థలు పనిచేయకపోవడం వంటి అంశాలు పిల్లల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు సిబ్బంది కొరతతో-పిల్లల హక్కులు ప్రమాదం శిశు గృహాలు, బాలసదనాలు, బాలరక్ష భవన్, చైల్డ్ లైన్,డిసిపియు లలో భారీ ఎత్తున ఖాళీలు ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని నింపకుండా చోద్యం చూస్తుంది ఫీల్డ్ స్టాఫ్ లేకపోవడంతో లైంగిక వేధింపులు, మిస్సింగ్ కేసులు, అక్రమ దత్తతలు పెరుగుతున్నాయని అధికారులు కూడా ఒప్పుకుంటున్నారు. రెండు జిల్లాల్లోనే నోటిఫికేషన్లు - మిగతా జిల్లాల్లో బ్యాన్ ఎందుకు రాష్ట్రం అన్ని జిల్లాల్లో సిబ్బంది నియామకాలు బ్యాన్‌లో ఉన్నాయంటూ చెబుతుండగా, రాజన్న సిరిసిల్ల మరియు పెద్దపల్లి జిల్లాల్లో మాత్రం నోటిఫికేషన్లు జారీ చేసి నియామకాలు జరగడం వివాదాస్పదమైంది.అదే అనుమతులు మిగతా జిల్లాలకు ఎందుకు ఇవ్వడం లేదని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు గడువు ముగిసినా నియామకాలు లేవు ఉన్నవారు బాధ్యత లేకుండా వ్యవహారం అనేక జిల్లాలలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) గడువు ముగిసి మూడు సంవత్సరాలు అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టలేదు.ఇంతలో గడువు ముగిసినా పదవిలో కొనసాగుతున్న కొందరు సి డబ్ల్యూ సి సభ్యులు మా గడువు అయిపోయిందని చెప్పి బాధ్యత లేకుండా,కేసులను ఆలస్యపరుస్తూ, అనధికారికంగా వ్యవహరిస్తున్నారని పిల్లల రక్షణ విభాగానికి చెందిన సిబ్బంది ఆరోపిస్తున్నారు.ఇది పిల్లల కేసులపై తక్షణ నిర్ణయాలు తీసుకోబడకపోవడానికి ప్రధాన కారణంగా మారింది జీతాలు ఆగిపోవడంతో సేవలు నిల్ బాలరక్ష భవన్ డ్రైవర్లు, డిసిపియు చైల్డ్ లైన్, శిశు గృహాలు, బాలసదనాల సిబ్బందికి గత 5%-%6 నెలలుగా జీతాలు రావడం లేదు.దీని వలన సేవల నాణ్యత తీవ్రంగా పడిపోయింది. సిబ్బంది ఆర్థిక ఇబ్బందుల్లో పనిచేస్తుండడం వల్ల మానిటరింగ్, ఫాలో-అప్ పూర్తిగా దెబ్బతింది. పిల్లల రక్షణ వ్యవస్థలను పునరుద్ధరించాలని డిమాండ్ సఖి సెంటర్లను ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని ప్రకటించి కూడా సం కాలం అవుతున్న దీనికి సంబంధించి ఎటువంటి నిర్ణయం అమలు చేయకపోవడం పై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే అన్ని వ్యవస్థలూ సిబ్బంది లేక శూన్య స్థితికి చేరుకున్నాయని మానవహక్కుల సంఘాలు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ఈ విషయం పై జోక్యం అవసరం ఉన్నది. రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల తరహాలోనే అన్ని జిల్లాల్లో ఖాళీలను వెంటనే నింపాలని, గడువు ముగిసిన సిడబ్ల్యుసి లను రద్దు చేసి కొత్త నియామకాలు చేయాలని,సిబ్బంది జీతాలు వెంటనే విడుదల చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను బాలహక్కుల సంస్థలు, కోరుతున్నారు.

# ఎన్నికల నగారా నేటి నుంచే గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభం

వాంకిడి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేయదలచిన అభ్యర్థుల కోసం నామినేషన్ ప్రక్రియ నేటి నుంచే ప్రారంభమైంది. వాంకిడి మండలంలో మొదటి విడత నామినేషన్లు మరియు మొదట విడత లోనే గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ఎత్తి వేయడంతో పోటీ చేసే ఆశావాహులు పెరిగే అవకాశం ఉన్నది. మూడు విడతల్లో పోలింగ్ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం ప్రకారం, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించబడనున్నాయి: డిసెంబర్ 11 %-% తొలి విడత పోలింగ్, డిసెంబర్ 14 %-% రెండో విడత పోలింగ్, డిసెంబర్ 17 %-% మూడో విడత పోలింగ్ మూడు విడత నామినేషన్లు నామినేషన్ తేదీలు మొదటి విడత నామినేషన్లు: నవంబర్ 27 నుండి రెండో విడత నామినేషన్లు: నవంబర్ 30 నుండి మూడో విడత డిసెంబర్ 3 నుండి అభ్యర్థులు తప్పనిసరిగా కలిగి ఉండవలసిన పత్రాలు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయదలచిన అభ్యర్థులు క్రింది దస్తావజాలు సిద్ధం చేసుకోవాలి: అవసరమైన పత్రాలు / షరతులు కుల ధ్రువీకరణ పత్రం (జనరల్ కేటగిరీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కూడా సమర్పించాలి) ఇంటి పన్ను %ు% నల్లా బిల్లులు పూర్తి చెల్లింపు అభ్యర్థి పేరుపై ఉన్న గృహ పన్ను, నల్లా పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలి. ప్రపోజర్ (బలపరిచే వ్యక్తి) టాక్స్ చెల్లింపు బలపరిచే వ్యక్తి కూడా ఇంటి టాక్స్, నల్లా బిల్లులు చెల్లించి ఉండాలి. లి గ్రామ పంచాయతీ నుండి ఏ ప్రభుత్వ బకాయిలు లేకుండా నో డివ్ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. నామినేషన్ పత్రాలు ఎంపీడీఓ కార్యాలయంలో లభ్యమయ్యే నామినేషన్ పత్రాలను సరిగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నింపాలి. బలపరిచే వ్యక్తి అర్హత సర్పంచ్ అభ్యర్థిని బలపరిచే వ్యక్తి అదే గ్రామ పంచాయతీ ఓటర్ అయి ఉండాలి. వార్డు సభ్యుడిని బలపరిచే వ్యక్తి అదే వార్డు ఓటర్



అయి ఉండాలి. కాకా వాంకిడి మండలంలో మొదటి విడత నామినేషన్లు మరియు మొదట విడత లోనే గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం నిబంధన ఎత్తి వేయడంతో పోటీ చేసే ఆశావాహులు పెరిగే అవకాశం ఉన్నది.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ ఆచరిద్దాం

మామడ మండల్ రిపోర్టర్:26నవంబర్(తెలంగాణ పత్రిక)

భారత రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ గౌరవిస్తూ ఆచరిద్దామని మామడ ఎంపీడీవో సుశీల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగ (సంవిధాన్) దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయ సిబ్బందితో కలిసి రాజ్యాంగ ఆచరణానికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భారత రాజ్యంగాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరికృష్ణ, ఏపీవో శివాజీ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు



# ఎవరో దయతలిస్తే ఎంపీ కాలేదు ఏడు నియోజకవర్గాల ప్రజలు ఎన్నుకున్నారు

- ప్రొటోకాల్? పాటించని ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి
- పెద్దపల్లి కాంగ్రెస్? పార్టీ సీనియర్? లీడర్ల డిమాండ్?

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 26 ( తెలంగాణ పత్రిక )




పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను ఏడు నియోజకవర్గాల ప్రజలు ఎన్నుకున్నారని, అలాంటి నాయకుని పట్ల అధికారులు వివక్ష చూపిస్తూ ప్రొటోకాల్? పాటించడం లేదని, అలాంటి ఆఫీసర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కాంగ్రెస్? పార్టీ సీనియర్? లీడర్లు డిమాండ్? చేశారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. యువ నాయకుడు అయిన ఎంపీ గడ్డం వంశీకృష్ణను ప్రోత్సహించాల్సిన నాయకులు, అధికారులు ఎందుకు దూరం పెడుతున్నారని ప్రశ్నించారు. ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు ఓటు వేస్తే గెలిచారని, ఎవరో దయ తలిస్తే గెలవలేదన్నారు. పదేపదే ఎంపీ విషయంలో అధికారులు ప్రోటోకాల్ ను ఎందుకు విస్మరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎంపీ వంశీ కృష్ణను చిన్నచూపు చూస్తే సహించేది లేదని, మరోసారి పునరావృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కాక వెంకట స్వామి మనువడగా, మంత్రి వివేక్? వెంకటస్వామి తనయుడుగా, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మచ్చలేని నాయకుడుగా ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నాడన్నారు. దళిత ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న జిల్లాలోని ప్రజాప్రతినిధులు , అధికారులు తమ ప్రవర్తన మార్చుకోవాలన్నారు. మూడు తరాలుగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ ధైర్యం చెప్తున్నారన్నారు. సీఎం మీటింగ్? నాటి నుంచి గత రెండు రోజుల క్రితం జరిగిన చీరల పంపిణీ వరకు ఎంపీ వంశీకృష్ణ పట్ల పెద్దపల్లి అధికారులు వివక్ష చూపుతున్నారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే చీఫ్? సెక్రెటరీతో పాటు పార్లమెంటు సెక్రెటరీకి, ఎస్సీ కమీషన్? పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూషనవేన రమేష్ గౌడ్, బొంకూరి కైలాసం, బాలసాని సతీశ్, కుక్క చంద్రమౌళి, అల్లం సతీశ్, పాతకుల మహేష్, ఆరేపల్లి రాహుల్, పత్తి లక్మరెడ్డి, పర్స విజయ్, సాతురి రవి, పల్లె ప్రశాంత్, గడ్డం సతీశ్, పలకల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

- పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు.
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు
- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు
- మొదటి వి డత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 26 ( తెలంగాణ పత్రిక )




పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూరాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుదలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్ , యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలన్నారు నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలనినామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలు టి-పోల్ లో అప్ లోడ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడతగా 5 మండలాలోని గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేందుకు ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎం.సి.ఎం.సి , మీడియా సెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో చెరువులను సందర్శించిన కర్ణాటక బృందం

- హైడ్రా చర్యలు భేష్..
- చెరువుల పునరుద్ధరణ అద్భుతం

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 26:



ఆక్రమణలు తొలగించి చెరువులను పునరుద్ధరించడం గొప్ప పరిణామం అని కర్ణాటక బృందం హైడ్రాను కొనియాడింది. చెరువుల పునరుద్ధరణ పనులు ఎలా జరుగుతున్నాయని కర్ణాటకలోని బెంగళూరును సందర్శించిన హైడ్రా,నెలల్లోనే మెరుగైన పనితీరుతో హైదరాబాద్‌లో ఫలితాలు సాధించిందని అభినందించారు. బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుతో పాటు నగరంలో మొదటివిడతగా హైడ్రా పునరుద్ధరించిన పలు చెరువులను కర్ణాటకలోని వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించింది. అనంతరం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఏవీ రంగనాథ్ ని కలిసి చెరువుల పునరుద్ధరణలో ఎదురైన సవాళ్లను వాటిని అధిగమించిన తీరును అడిగి తెలుసుకున్నారు. బెంగళూరులోని చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ జరుగుతున్న తీరును పరిశీలించిన హైడ్రా, అనతి కాలంలోనే మేము ఇక్కడకు వచ్చి చూసేలా చెరువులను పునరుద్ధరించారు. బతుకమ్మకుంటను చూశాం.ఆక్రమణలకు గుర్త్రై,నాడు ముళ్ల పొదలతో ఉన్న చిత్రాలను, వీడియోను చూశాం.నేడు అక్కడ నయనమనోహర దృశ్యం కనిపించింది. ఆక్రమణలు తొలగించి ఏకంగా చెరువును సృష్టించిన తీరు.. అద్భుతం అనిపించింది. ఈ ఏడాది భారీ వర్షాలు కురిసినా,వరద ముంచెత్తలేదని స్థానికులు చెప్పిన విషయాన్ని కమిషనర్‌కు తెలిపారు.ఇదే పరిస్థితి మిగతా చెరువుల చెంత ఉందని కొనియాడారు.బెంగళూరు నగర మాజీ మేయర్, చెరువులను పునరుద్ధరణలో భాగస్వామ్యం అయిన అధికారులు, కాంట్రాక్టర్లు,సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సాంకేతిక బృందంతో సభ్యులు నగరంలో హైడ్రా పునరుద్ధరించిన చెరువుల సందర్శనలో పాల్గొన్నారు...

# ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం




వాంకిడి, నవంబర్ 26 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పంచశీలను ఆలపించి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సందేశాలను స్మరించుకున్నారు. రాజ్యాంగంపై అవగాహన ర్యాలీ అనంతరం జరిగిన సదస్సులో పలువురు నాయకులు మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ “రాజకీయంగా ఒక మనిషికి ఒక ఓటు, ఒక ఓటుకి ఒకే విలువ ఉన్నా, ఆర్థిక-సామాజిక రంగాల్లో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని తొలగించకపోతే ప్రజాస్వామ్య సౌధం ప్రమాదంలో పడుతుంది”అని 1949 నవంబర్ 26న అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు. భారత రాజ్యాంగం అమలై 76 సంవత్సరాలు పూర్తయి, దేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యంగా ఎదిగిందని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు విట్టల్, నాగ్ సేన్, రమేష్, దుర్గం శ్రీనివాస్, తిరుపతి, నారాయణ, మనోజ్, ప్రకాష్, దిలాజీ, భీమ్రావు, అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అమలులోకి స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి



తెలంగాణ పత్రిక, దమ్మపేట, నవంబర్ 26

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నవంబర్ 25 వ తేదీన గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారి జేసినారు. నవంబర్ 26వ తేదీ బుధవారం నుండి ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులోనికి వచ్చినట్లుగా తెలియజేసినారు. కావున ఈ ఎన్నికల నిర్వహణతో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంబంధం వున్న అన్ని రకాల పోస్టింగ్ లపై పూర్తిగా నిషేధం వున్నది. ముఖ్యంగా లౌడ్ స్పీకర్ల వాడకం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహించడం, ఇంకా అనేక నిబంధనలు తెలియజేయడం జరిగింది. ఇట్టి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అమలులో ఉండును. కావున దమ్మపేట మండలంలో అన్నీ రాజకీయ పార్టీ నాయకులు ఇట్టి ఎన్నికల నియమావళి తూచ తప్పకుండా పాటించవలసినదిగా సహాయ ఎన్నికల అథారిటీ దమ్మపేట ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ఆర్ఆర్ కలిసిన నూతన డీసీసీ అధ్యక్షురాలు,తోట దేవి ప్రసన్న



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసిసి అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన తోట దేవిప్రసన్న, బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ఆమెను అభినందించారు. భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు చేశారు. పార్టీ బలోపేతం, కేడర్‌కు ఉత్సాహం, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ చైతన్య కార్యక్రమాలపై పలు సలహాలు ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఉన్నారు.

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ,నాగా సీతారాములు



**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 26 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ,భజనమందిర్, సుజాతనగర్ మండలం సీతంపేట బంజరలో జరిగిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో అయ్యప్ప పడిపూజలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు

# పంచాయతి ఎన్నికల సన్నాహా సమావేశం



**ములకలపల్లి నవంబర్ 26 తెలంగాణ పత్రిక**

27.11.2025 గురువారం మ:2:00 గ. ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసెంబర్ 14 వ తేదీన జరగబోయే పంచాయతీ ఎన్నికల గురించి సన్నాహా సమావేశం జరుగుతున్నది దీనికి గౌరవ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారు కావున అన్ని పంచాయతీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ హాజరు కాగలరు అని ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు కోరారు

# నవీన్ యాదవ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**- కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న విశ్వాసంతోనే జూబ్లీహిల్స్ విజయం**



**అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 26, తెలంగాణ పత్రిక.**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన నవీన్ యాదవ్ ఘన విజయం సాధించి బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయనున్నారు ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రమాణస్వీకారానికి హాజరై శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు నవీన్ యాదవ్ ప్రజలకు మరింత చేరువై పని చేస్తారనే పూర్తి విశ్వాసంతోనే ఈ విజయం వరించిదన్నారు.

# అత్తింటి వేధింపులకు అల్లుడు బలి

**- పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చికిత్స పొందుతూ మృతి**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,26 (తెలంగాణ పత్రిక):**



భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి వేధిం పులు తాళలేక ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేం ద్రంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబస భ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరా బాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. వివా హం అయినప్పటినుంచి వేరుకాపురం పెట్టాల ని భార్య, అత్తమామలు ఒత్తిడి తెచ్చారు. ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమం లోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పం చాయితీ నిర్వహించగా అందరి సమక్షంలోనే తన కుమారుడిని దుర్భాషలాడి, పురుగుమం దు తాగి ఆత్మహత్య చేసుకోవాలని రెచ్చగొ ట్టారని ఆరోపించారు. పంచాయితీ అనంత రం పూజ కూతురుతో వెల్దుర్తిలో నివాసముం టున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్ళింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగా డు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబస భ్యులు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళ వారం మృతిచెందాడు. తన కుమారుడి మృ తికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణ మంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఇంచార్జ్ ఎస్సై జ్యోతి తెలిపారు.

# ఇందిరమ్మ మహిళ శక్తి కార్యక్రమం పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్

**జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 26(తెలంగాణ పత్రిక)**

జహీరాబాదులో జరిగిన ఇందిరమ్మ మహిళ శక్తి కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శేట్కార్ అలాగే సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండే సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొనడం జరిగింది ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది మహిళల సాధికారత ఆర్థిక స్వావలంబన ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన ఈ కార్యక్రమం ద్వారా మరింత బలంగా ప్రజలకు చేరువైంది స్థానిక మహిళలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు వారి అవసరాలు తెలుసుకోవడంలో నేతల పాల్గొనడం అభినందనీయం మన జహీరాబాద్ అభివృద్ధి మహిళల అభివృద్ధి నుంచే ప్రారంభమవుతుంది ఇదే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న అడుగులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి.




# దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలి పార్టీ శ్రేణులు బారీ సంఖ్యలో హాజరు కావాలీ

**ములకలపల్లి నవంబర్ 26 తెలంగాణ పత్రిక**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు పిలుపు మేరకు ఈ నెల 29 నిర్వహించే దీక్ష దివస్ ను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు రేగా కాంతరావు రాజ్యసభ సభ్యులు వద్ది రాజురవిచంద్ర ఇల్లందు ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు కొత్తగూడెం మాజీ చైర్ పర్సన్ సీతామాలక్ష్మి, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మానే రామకృష్ణ జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ జిల్లా ముఖ్య నేతలతో సన్నగా సమావేశం నిర్వహించారు సమావేశంలో దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి నియోజకవర్గ మండలనాయకులతో చర్చ జరిగిందని ఈ సందర్భం గా ములకలపల్లి మండల పార్టీ శ్రేణులకు తెలియజేస్తూ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అన్నారు తెలంగాణ వచ్చుడు కెసిఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరి అయిందన్నారు కెసిఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిండన్నారు. ఆ దీక్షతోటే తెలంగాణరాష్ట్రం ఏర్పడిందన్నారు. అందుకే ఆ రోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి ములకలపల్లి మండలం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. దీక్షదివస్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మాజీ చైర్మన్ జడ్పీటీసు లు ఎంపీపీలు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొననున్నారు. కావున ములకలపల్లి మండలం నుండి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు మాజీఎంపీటీసీలు, జెడ్పీటీసీలు సర్పంచులు, । వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు సభ్యులు పార్టీ కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శనగపాటి సీతారాములు తాండ్ర రాంబాబు సున్నం బాబురావు, తుర్రం శీను కొండ్రు సుందర్ రావు పురిటి నరసింహారావు సూరం పుల్లారావు బొర్రా సుధాకర్ సున్నం సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్న జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

**జహీరాబాద్ ప్రతనిది నవంబర్ 26(తెలంగాణ పత్రిక)**

మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు కలిసి రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకుంటారు ఈ రోజున 1949లో భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం రాజ్యాంగ విలువల పట్ల ప్రజలలో రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం గౌరవాన్ని పెంపొందించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడింది ఈ చారిత్రాత్మక రోజును స్మరించుకోవడానికి రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలను గౌరవించడానికి మరియు విద్యార్థులు పౌరులలో రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య విలువల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ



కారిక్రమంలో లక్ష్మి కవిత అన్నపూర్ణ లక్ష్మమ్మ, తుల్జమ్మ ఈరామణి పద్మమ్మ సరిత జయమ్మ రజిత ఎలీశమ్మ, లత తదితరులు పాల్గొన్నారు

# నిండు ప్రాణాన్ని ఆత్మహత్య నుండి కాపాడిన ఆత్మకూరు పోలీస్

**- వ్యక్తిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీస్**

**ఆత్మకూర్: నవంబర్ 26, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూర్ మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన మందపల్లి బాస్కర్ కుమారుడు మందపల్లి వినయ్ వయస్సు: 25 సం. చనిపోతా నంటు బెదిరిస్తూ ఇంట్లో నుండి వెళ్ళిపోయి తన ఫోన్ స్విచ్ఆఫ్ చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మందపల్లి భాస్కర్ కుమారుడు ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో ఆత్మకూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కు విషయం తెలిసిన వెంటనే వరంగల్ ఐటీ కోర్ వారి సహాయంతో ఫోన్ స్విచ్ఆఫ్ అయినప్పటికీ ఇంస్టాగ్రామ్ ఆదారంగా టెక్నోలోజి ఉపయోగించి తన లొకేషన్ తెలుసుకొని స్విచ్ ఆఫ్ చేసిన వ్యక్తిని గుర్తించి ఆత్మకూర్ కానిస్టేబుల్ కె. శ్రీనివాస్ వినయ్ ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని ఎస్ హెచ్ ఓ అతనికి కౌన్సిలింగ్ చేసి తన తల్లిదండ్రులకు అప్పగించారని ఆత్మకూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

